కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 04, ఏప్రిల్ 2026 | 16 పేజీలు





## అంజన్న ఆలయానికి

# అర్ధరాత్రి పోటెత్తిన భక్తులు

2లో

అంజన్న సన్నిధిలో మాల విరమణ చేసుకున్న భక్తులు

నేటి నుండి ఆలయంలో ఆర్జిత సేవలు అమలులోకి..

# ఉమ్మడి హేట్టి ప్రాజెక్టు నిర్మించాలి

కాళేశ్వరం ప్రాజెక్టును పునరుద్ధరించాలి

ప్రాజెక్టుల నిర్మాణం తోనే తెలంగాణ సస్యశ్యామలం

కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో సాగు తాగు నీటి కొరత ఉండదు

మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: తుమ్మడి హెట్టీ ప్రాజెక్టును వెంటనే నిర్మించాలని కాలేశ్వరం ప్రాజెక్టు మరమతులు చేపట్టాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల పట్టణం లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆయన స్వగృహంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీ ఆర్ పాటిల్ కాళేశ్వరం ప్రాజెక్ట్ లక్ష కోట్లు కొట్టుకుపోయింది అని అనడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజ్ లు ఒక భాగం మాత్రమే అన్నారు. మూడు బ్యారేజ్ లు పునరుద్ధరించాలంటే 500 వందల కోట్లు మాత్రమే అయ్యే అవకాశం ఉంది అన్నారు ప్రాణహిత నది జలాలను వినియోగించునే విధముగా ప్రభుత్వం ఆలోచించడం లేదు.

2లో





అంజన్న లడ్డూలు కూడా కరువేనా?

లడ్డూలు లేక కౌంటర్ల మూసివేత

గంటల తరబడి క్యూ లైన్‌లో భక్తుల నిరీక్షణ

అధికారుల తీరుపై ఆగ్రహించిన అంజన్న భక్తులు

మల్యాలప్రభాతవార్త కొండగట్టు అంజన్న భక్తులకు ఆలయంలో ఇప్పుడున్న ఇబ్బందులకు తోడు కొత్త సమస్య మొదలైంది, ఇప్పటికే ఆలయంలో నాసిరకం, నామ మాత్రపు పనుల తో వేరసి ఏకంగా జయంతి ప్రారంభం రోజే కళ్యాణ కట్ట వద్ద ఏర్పాటుచేసిన చలువ పందిళ్లు కుప్పకూలి 15 మంది గాయాలతో ఆస్పత్రి పాలైన ఘటన తో ఆలయంలో అపశృతి నెలకొనగా, శుక్రవారం వందలాది కిలో మీటర్ల దూరం నుండి కొండ గట్టుకు వచ్చి దర్శనం చేసు కున్న అనంతరం లడ్డు ప్రసాదాల కోసం క్యూ లైన్ లో నిలబడ్డ దీక్ష స్వాములు, భక్తులకు నిరాశ మిగిలింది.

## అంజన్న ఆలయంలో

# లడ్డూల లొల్లి..!

2లో

## భారంగా భావించి.. బావిలో పడేసి..

## కవలలను కడతేర్చిన

# కన్నతండ్రి



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కరీంనగర్ మండలం జూబ్లీ నగర్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. కంటికి రెప్పలా కాపాడా ల్సిన తండ్రి ఆడపిల్లలు భారంగా భావించి కడతేర్చిన ఘటన ఉదయ విధారకంగా మారింది. జూబ్లీనగర్ గ్రామానికి చెందిన కచ్చు శ్రీశైలం కు 6 ఏళ్ల క్రితం మానకొండూరు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన చుక్క రాజమల్లు కుమార్తె మోనిక తో వివాహం జరిగింది.

2లో

### అంజన్న ఆలయానికి

# అర్ధరాత్రి పోటెత్తిన భక్తులు

**అంజన్న సన్నిధిలో మాల విరమణ చేసుకున్న భక్తులు**

**నేటి నుండి ఆలయంలో ఆర్జిత సేవలు అమలులోకి..**

**మల్యాల/ప్రభాతవార్త** కొండగట్టులో జరుగుతున్న హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా అంజన్న ఆలయానికి గురువారం అర్ధరాత్రి వేల సంఖ్యలో హనుమాన్ దీక్ష భక్తులు పోటెత్తారు, సాయంకాలం నుండి వేలాది మంది భక్తులు కరీంనగర్ నిజామాబాద్ మార్గాల నుండి పాదయాత్రలతో సాధారణ భక్తులు దీక్షలు చేపట్టిన భక్తులు పాదయాత్రలతో చేరుకోవడంతో కొండపైన కాషాయ దండులా మారింది, హనుమాన్ జయంతి పౌర్ణమి రోజు కావడంతో కొండగట్టుకు కాలినడకన వచ్చిన భక్తులు అర్ధరాత్రి వరకు ఆగి శుక్రవారం మొదలుకాగానే తమ దీక్షల విరమణ కు క్యూ లైన్ లలో బారులు తీరడంతో ఆలయంలో కిక్కిరిసిపోయింది, ఇరుముడులతో వచ్చిన స్వాములు దీక్షల విరమణ మండపం వద్ద శ్రీ స్వామివారి ముందు అర్చకుల ఆధ్వర్యంలో వేల సంఖ్యలో భక్తులు తమ దీక్షలను విరమించుకున్నారు, కళ్యాణ కట్ట వద్ద తలనీలను సమర్పించుకునేందుకు కూడా భక్తులు పోటీపడ్డారు, కాగా ఆలయంలో శ్రీ స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు క్యు లైన్లో ఉండగా అవి నిండిపోయి ఆలయ పరిసరాల్లో భక్తులు వేచి చూశారు, ఆలయంలో స్వామి వారితో పాటు అనుబంధ ఆలయాలైన శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ అమ్మవార్లను కూడా భక్తులు దర్శించుకున్నారు,

**అంజన్నకు పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు**

హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామి వారికి మూడవరోజు శ్రీ స్వామివారికి ఆలయ అర్చకులు పంచామృత అభిషేకాలు నిర్వహించారు, అంతేకాకుండా తమల ఆకుల, పండ్లు, పుష్పాలతో అలంకరించి విశిష్ట పూజలను నిర్వహించారు,

**నగర సంకీర్తనలతో మార్మోగిన కొండగట్టు**

కొండగట్టు అంజన్న దర్శనానికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు కాషాయం అంజన్న జెండా లను చేత పట్టుకుని, కాళ్లకు సాక్స్ లు ధరించుకొని వందలాది కిలోమీటర్ల నుండి కాలినడకన భక్తులు నగర సంకీర్తనలు చేస్తూ ఆలయానికి తరలివచ్చారు, శ్రీరామ జయరామ జయ జయ రామ పాటలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.



**బేతాళ స్వామి ఆలయంలో రద్దీ**

శని ,గ్రహ పీడలను తొలగిపోవాలని అనేక మంది భక్తులు శ్రీ బేతల స్వామి ఆలయంలో దర్శించుకున్నారు, అంతేకాకుండా పక్కనే గల అల్లుబండ వద్ద కూడా తమ పీడలు తొలగాలని, ఆరోగ్య శక్తి సామర్థ్యాలు ఇవ్వాలని దర్శించు కున్నారు, ఎంతో ప్రాధాన్యత గల ఈ ఆలయంలో శుక్రవారం సాధారణ భక్తుల రద్దీ ఏర్పడింది.

**సౌకర్యాలు లేమితో భక్తుల అగచాట్లు**

కొండగట్టులో ఎప్పటిలాగే జయంతి ఉత్సవాలలో భక్తులకు ఇబ్బందులు తప్ప దం లేదు, ఆలయంలో నాసిరకం పనులు, నాణ్యతలేని ప్రసాదాలు , పలు చోట్ల అక్రమాలు చోటు చేసుకోవడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు, పలుచోట్ల కాలినడకన వచ్చే భక్తులకు చలివేంద్రాలు లేక తాగునీటి కోసం ఇబ్బందులు పడ్డారు, మాలవిరమణ చీకట్లో కూడా చేతివాటం ప్రదర్శిస్తున్నారని అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు,

**నేటి నుండి ఆలయంలో ఆర్జిత సేవలు అందుబాటులోకి**

ఆలయంలో జయంతి ఉత్సవాల సందర్భంగా ఈనెల 1 నుండి 3 వరకు నిలిపివేసిన ఆర్థిక సేవలను తిరిగి శనివారం నుండి భక్తులకు అందుబా టులోకి రానున్నాయి,

**చల్లగా చూడు అంజన్న...**

బుధవారం ప్రారంభమైన చిన్న జయంతి ఉత్సవాలు శుక్రవారంతో ముగిసా యి, ఈ సందర్భంగా దీక్షలు విరమించుకున్న భక్తులు, అంజన్న సన్నిధిలో మొక్కులు చెల్లించుకుని తమను చల్లగా చూడు,,, మళ్ళీ వస్తామని తిరుగు ప్రయాణమయ్యారు, కాగా మూడు రోజులుగా జరుగుతున్న ఉత్సవాలకు సుమారు 2 లక్షల లోపు భక్తులు శ్రీ స్వామివారి ని దర్శించుకున్నట్లు అంచనా వేస్తున్నారు.



### అంజన్న ఆలయంలో

# లడ్డూల లొల్లి..!

**అంజన్న లడ్డూలు కూడా కరువేనా?**

**లడ్డూలు లేక కౌంటర్ల మూసివేత**

**గంటల తరబడి క్యూ లైన్లో భక్తుల నిరీక్షణ**

**అధికారుల తీరుపై ఆగ్రహించిన అంజన్న భక్తులు**

**మల్యాల/ప్రభాతవార్త** కొండగట్టు అంజన్న భక్తులకు ఆలయంలో ఇప్పుడున్న ఇబ్బందులకు తోడు కొత్త సమస్య మొదలైంది, ఇప్పటికే ఆలయంలో నాసిరకం, నామమాత్రపు పనుల తో వేరసి ఏకంగా జయంతి ప్రారంభం రోజే కళ్యాణ కట్ట వద్ద ఏర్పాటుచేసిన చలువ పందిళ్లు కుప్పకూలి 15 మంది గాయాలతో ఆస్పత్రి పాలైన ఘటన తో ఆలయంలో అపశృతి నెలకొనగా, శుక్రవారం వందలాది కిలోమీటర్ల దూరం నుండి కొండగట్టుకు వచ్చి దర్శనం చేసుకున్న అనంతరం లడ్డు ప్రసాదాల కోసం క్యూ లైన్ లో నిలబడ్డ దీక్ష స్వాములు, భక్తులకు నిరాశ మిగిలింది, లడ్డు ప్రసాదం కొనేందుకు రెండు గంటల పాటు తాము క్యూ లైన్ లో నిలబడితే తీరా కౌంటర్లు మూసివేశారని భక్తులు అధికారుల తీరుపై మండిపడ్డారు, తమకు లడ్డూలు కావాలని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఎంతో భక్తితో తాము పొరుగు రాష్ట్రాల నుండి కాలినడకన వస్తే కనీసం లడ్డు కొనేందుకు వెళ్తే అక్కడ లడ్డూలు లేవని కౌంటర్ మూసివేయడం ఏమిటని సిబ్బందిని నిలదీశారు, దీంతో అనేక మంది భక్తులు సిబ్బంది మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది, ఇదిలా ఉండగా హనుమాన్ చిన్న జయంతికి భారీ సంఖ్యలో భక్తులు వస్తారని తెలిసినా అందుకు తగ్గట్టు లడ్డూలు తయారు చేయాల్సి ఉండగా ఆలయానికి చివరి రోజు లడ్డూలు అందుబాటులో లేకపోవడం పట్ల వారు నిరాశకు గురయ్యారు, ఆలయానికి మాలవిరమణ, ప్రత్యేక దర్శనాలు, లడ్డూ ప్రసాదాల అమ్మకాల ద్వారా ఆదాయం కూడా ఎక్కువగానే ఉంటుంది, భక్తులు కూడా ఇష్టపడి లడ్డూలను కొనుగోలు చేస్తారు, కొండగట్టులో లడ్డూల కొరత రావడం భక్తులకు ఆగ్రహం తెప్పించింది, సంబంధిత అధికారులు కూడా భక్తుల ప్రశ్నలకు జవాబు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని పలువురు భక్తులు ఆందోళన చేశారు.

# ఉమ్మడి హెట్టి ప్రాజెక్టు నిర్మించాలి

**కాళేశ్వరం ప్రాజెక్టును పునరుద్ధరించాలి**

**ప్రాజెక్టుల నిర్మాణం తోనే తెలంగాణ సస్యశ్యామలం**

**కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి**

**రాష్ట్రంలో సాగు తాగు నీటి కొరత ఉండదు**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** తుమ్మడి హెట్టి ప్రాజెక్టును వెంటనే నిర్మించాలని కాళేశ్వరం ప్రాజెక్టు మరమతులు చేపట్టాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల పట్టణం లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆయన స్వగృహంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీ ఆర్ పాటిల్ కాళేశ్వరం ప్రాజెక్ట్ లక్ష కోట్లు కొట్టుకుపోయింది అని అనడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజ్ లు ఒక భాగం మాత్రమే అన్నారు. మూడు బ్యారేజ్ లు పునరుద్ధరించాలంటే 500 వందల కోట్లు మాత్రమే అయ్యే అవకాశం ఉంది అన్నారు ప్రాణహిత నది జలాలను వినియోగించుకునే విధముగా ప్రభుత్వం ఆలోచించడం లేదు.



అన్నారు ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తుమ్మడి హెట్టి వద్ద 152 మీటర్ల నిర్మాణం చేసి, ఒక లిఫ్ట్ ద్వారా ఎల్లం పల్లికి నీటిని తరలించాలని ప్రయత్నం చేస్తే, 152 మీటర్లు మహారాష్ట్ర అంగీకరించలేదు అన్నారు. ప్రాణహిత గోదావరి కలిసే చో ట100 మీటర్ల దిగువన మేడిగడ్డ, అన్నారం సుందిల్ల నిర్మాణం చేసి, వినియోగంలోకి తీసుకువచ్చిన, నిర్మాణ లోపమా.నిర్వహణ లోపమా కారణం ఏదైనా.. పిల్లర్లు కుంగి పోయి,రెండేళ్ల గడిచిపోయాయి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉత్తర తెలంగాణకే కాదు యావత్ రాష్ట్రానికి ఆధారం అన్నారు. హైదరాబాద్ దాహర్తి తీర్చడంతో పాటు, పారిశ్రామిక అవసరాలకు, మూసి ప్రక్షాళన కూడా ప్రాణహిత పై ఆధార పడబోతున్నాం అన్నారు కడెం, ఎస్ ఆర్ ఎస్ పి నుండి 100 టీ ఎం సి లు నీటి లభ్యత ఉండే అవకాశం ఉండి అన్నారు అదృష్టం కొద్ది వాతావరణం అనుకూలంగా ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో తుమ్మడి హెట్టి బ్యారేజ్ తవ్విన కాలువలను రీ డిజైన్ చేయాలని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో కూడా చేర్చింది అన్నారు యావత్ తెలంగాణకు ఆధారమైన ప్రాణహిత నది జలాలను వినియోగించుకునేందుకు కనీసం డిజైన్ కూడా రూపొందించలేదు. బడ్జెట్ లో కేవలం 152 కోట్లు మాత్రమే కేటాయించారు అన్నారు. నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక సమర్పించి ఏదాది గడుస్తున్న, మేడిగడ్డ పునరుద్ధరించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు అన్నారు. మేడిగడ్డ కాంట్రాక్టర్ మరమతు చేసే బాధ్యత ఉంది. కాంట్రాక్టర్ మరమతు చేయనట్లయితే రాష్ట్ర ప్రభుత్వమే మరమతులు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది అన్నారు మేడిగడ్డ పునరుద్ధరణ పై ప్రభుత్వం ఏం ఆలోచన చేస్తుంది తెలపాలన్నారు మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల మూడు బ్యారేజ్ ల నిర్మాణ వ్యయం 8 వేల కోట్లు మాత్రమే అన్నారు కిషన్ రెడ్డి విమర్శనాత్మకంగా చూడడమే తప్పా నిర్మాణాత్మకంగా నీటిని వినియోగించుకునేల ఆలోచించకపోవడం దురదృష్టకరం అన్నారు వాతావరణం అనుకునించకుంటే తెలంగాణ ఎడారిగా మారే ప్రమాదం ఉంది అన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల ప్రజల సొత్తు అన్నారు ఎస్ ఎల్ బి సి కుంగిపోయి, కార్మికులు మృతి చెందారు.. అది వదిలేస్తారా.. నిర్మాణం చేసేందుకు ప్రభుత్వ ఆలోచన చేస్తున్నారు కదా అన్నారు మేడిగడ్డ పునరుద్ధరణ గురించి ఎందుకు ఆలోచించడం లేదు.. విమర్శ ఒక భాగం మాత్రమే కావాలి.. విమర్శనే జవాబు కాదు అన్నారు మేడిగడ్డ పునరుద్ధరిం చాలని, వినియోగంలోకి తీసుకు రావాలని ఆలోచించాలి అన్నారు. రాబోయే రెండేళ్ల లో తు మ్మ డి హెట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం సాధ్యం కాదు అన్నారు మేడిగడ్డ పునరుద్ధరణ చేపట్టకపోతే దాదాపు 18 లక్షల ఎకరాలు, హైదరాబాద్ పారిశ్రామిక అవసరాలు తీరేదేలా అన్నారు మేడిగడ్డ అన్నారం సుందిల్ల పునరుద్ధరణ చేపట్టకపోవడంతో.. మన నీళ్లు పోలవరం ప్రాజెక్ట్ కు చేరుకున్నాయి అన్నారు నిర్మాణాత్మకంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా పునరుద్ధరణ చేపట్టకపోతే తెలంగాణ సమాజం క్షమించదు అన్నారు. తక్షణమే ప్రభుత్వం మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలి అని ప్రభుత్వానికి జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గతంలో మార్పు రావాలి.. కెసిఆర్ పోవాలి అని పదేళ్ల తర్వాత ప్రజల్లో మార్పు వస్తే ఇప్పుడు పరిస్థితి మారింది. రెండేళ్లలో ఇప్పుడు మార్పు రావాలి రేవంత్ రెడ్డి పోవాలి అనే పరిస్థితి వచ్చింది అన్నారు. ప్రాణహిత నదీ జలాలను వినియోగించుకోకవడం, పునరుద్ధరించపోవడం రేవంత్ రెడ్డి నిర్లక్ష్య పాలనకు నిదర్శనం అన్నారు ఏ పార్టీలో చేరాలనేది అభిమానుల ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటాను అన్నారు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు నా పై ఉన్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. గంగారెడ్డి నీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకం చేసేందుకు ముఖ్య మంత్రి ఆమోదం తెలిపిన తర్వాత అమలు చేయలేదు. కారణం ఏదైనా నా సహచరుడిని కోల్పోయాను అన్నారు. నేను ఇప్పుడు కాంగ్రెస్ లో లేను.. నా అడ్డు తొలగించుకోవాలని నామినేటెడ్ పోస్టులు భర్తీ జాప్యం చేసినట్లు కనపడుతుంది అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు దుర్గయ్య రాజేందర్, పుప్పాల అశోక్, రాధా కిషన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

### భారంగా భావించి..

**బావిలో పడేసి..... కవలలను కడతేరిచిన కన్నతండ్రి**

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కరీంనగర్ మండలం జుబ్లీ నగర్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. కంటికి రెప్పలా కాపాడా ల్సిన తండ్రి ఆడపిల్లలు భారంగా భావించి కడతేర్చిన ఘటన ఉదయ విదారకంగా మారింది. జుబ్లీనగర్ గ్రామానికి చెందిన కచ్చు శ్రీశైలం కు 6 ఏళ్ల క్రితం



మానకొండూరు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన చుక్క రాజమల్లు కుమార్తె మోనిక తో వివాహం జరిగింది. వారికి ఇద్దరు కూతుర్లు కవలలు, గీతాంశీ, గీతాన్విక 4 సంవత్సరాలు. ఇద్దరూ ఆడపిల్లలే కావడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవల జరుగుతుండేవి. ఈ క్రమంలో పిల్లలు ఇద్దరినీ తీసుకొని పొలం వద్దకు వెళ్లిన శ్రీశైలం పిల్లలు ఇద్దరినీ హతమార్చాడు. పిల్లలను తనతో పాటు పొలానికి తీసుకువెళ్ళి కావాలనే వారిని బావిలో ముంచి చంపినట్లుగా కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. గీతాంశీ శవం పైకి తెలగ, గీతాన్విక మృతదేహం లభ్యం కాలేదు. శ్రీశైలం కదలికలపై అనుమానం వ్యక్తం చేసిన స్థానికులు అతడే హత్య చేశాడని నిర్ధారించుకొని చితకబాది పోలీసులకు అప్పగించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పిల్లల మృతదేహాల కోసం గాలింపులు చేపట్టారు. శుక్రవారం రాత్రి వరకు గాలింపులు చేయగా రెండో మృతదేహం కూడా లభ్యమయింది. సంఘటన స్థలాన్ని ఏసిపి విజయ కుమార్ సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఘటన స్థలంలో పంచనామా నిర్వహించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పిల్లల తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# అభివృద్ధి పనులు సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని ప్రభాతవార్త:



మంథని ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులు సమయానికి నాణ్యతతో పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంథని పట్టణం లోని అయ్యగారి చెరువు రీ మోడలింగ్ పనులను కలెక్టర్ పరిశీలించారుఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలో అభివృద్ధి పనులు సమయానికి, నాణ్యతతో పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి పై సమగ్రంగా ఆరా తీసి, ఇప్పటికే ఆమోదించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదనపు పనుల కోసం మరిన్ని నిధులు అవసరమైతే వెంటనే అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని, అంచనాలు అందిన వెంటనే అవసరమైన అదనపు నిధులను మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని అయ్యగారి చెరువు రీమోడలింగ్ పనులను కలెక్టర్ పరిశీలించారు. చెరువు పునర్నిర్మాణ పనులను వచ్చే సోమవారం నుంచి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి ప్రతిపాదిత పనుల్లో కనీసం 50 శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనులు వేగవంతంగా, నాణ్యతతో కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోకు మంటలు

## -ఆర్పిన ఫైర్ ఇంజన్

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



కరీంనగర్ నుండి సిద్దిపేటకు వెళ్తున్న ఆటో తిమ్మాపూర్ మం డలం ఇంద్రనగర్ వద్ద మంటల్లో కాలిపోయింది. టాటా ఏస్ ఆటో ప్రయాణికులతో సిద్దిపేటకు వెళు తుండగా ఇంజన్లో పొగలు రావడంతో డ్రైవర్ హైమద్ పాషా ఇంద్రనగర్ వద్ద ఆటోను పక్కకు ఆపి అందులోని ప్యాసింజర్లను దించాడు. ఇంజన్లో పొగలు రావడంతో డ్రైవర్ పరిశీలిస్తుండగా మంటలు ఎక్కువయ్యాయి. వెంటనే పోలీసులకు, ఫైర్ సిబ్బందికి కు సమాచారం అందించారు. కరీంనగర్ నుండి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పేసింది. ఆటో పూర్తిగా కాలిపోయిందని డ్రైవర్ అహ్మద్ పాషా తెలిపారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం పెద్ద కోడూరు చెందిన అహ్మద్ పాషా తో పాటు ఆరుగురు ప్రయాణికులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

# సీసి రోడ్డు పనులు అడ్డుకున్న యువకుడిపై కేసు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం భూములపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులను అడ్డుకున్న యువకుడిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాల్లోకెళ్తే రుద్రారపు ఎల్లయ్య అను వ్యక్తి మాధవరెడ్డి అనే కాంట్రాక్టర్ వద్ద పని చేస్తాడు. గత పది రోజుల కిందట కాంట్రాక్టర్ మాధవరెడ్డి తో రుద్రారపు ఎల్లయ్యతో బాటు 8 మంది కలిసి బొమ్మనపల్లి గ్రామం చిగురుమామిడి మండలం లో సిసి రోడ్డు పనుల్లో భాగంగా సాయంత్రం వారందరూ వారి సామాన్లతో అక్కడ పని చేసుకుంటున్నారు. గురువారం రోజున సీసీ రోడ్డు పని చేస్తుండగా సాయంత్రం అందాద ఐదు గంటల ప్రాంతం లో గ్రామానికి చెందిన మామిడి రమేష్ అను యువకుడు ఇష్టం వచ్చినట్టు నాన బూతు మాటలు తిడుతూ మా ఇంటి పక్కన రోడ్డు ఎవడు పోయమన్నాడు అంటూ వారిపై దాడి చేసి, పక్కన ఉన్న రాళ్లతో కొట్టగా రుద్రారపు ఎల్లయ్య కు ఎడమ చేతికి బలమైన గాయం అయినదని, దానితోపాటు అక్కడ ఉన్న సలాకల చువ్వతో వారి యొక్క స్కూటీని సైతం కొట్టగా సైడ్ అద్దం, డూమ్ పగిలినట్లు ఫిర్యాదు లో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. ఎందుకు కొడుతున్నావని అడగగా ఏ ఊరు రా మీది ఇక్కడికి బతకడానికి వచ్చి మా మీదకే మాట్లాడుతున్నారా అంటూ పబ్లిక్ లో తిట్టినాడని, రుద్రారపు ఎల్లయ్య మామిడి రమేష్ తో మేము ఇక్కడ గవర్నమెంట్ పని మీదనే సిసి రోడ్డు పోసుకొని వెళ్లడానికి వచ్చినాము అని చెప్పినా వినకుండ అక్కడే ఉన్న వారి యొక్క సామానులు మొత్తం ధ్వంసం చేసినాడని తెలిపారు. శుక్రవారం రోజున రుద్రారపు ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి పృధ్విధర్ గౌడ్ తెలిపారు.

# అనుమతి లేని ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

చిగురుమామిడి, ప్రభాత వార్త :




ప్రభుత్వ అనుమతులు లేకుండా కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న పోలీసులు ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. శుక్రవారం రోజున సాయంత్రం 4 గంటల సమయమున చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా దొంగతనంగా ఇందుర్తి వాగు నుండి ఇసుక రవాణా చేయుచున్న ట్రాక్టర్ నెంబర్ టీజీ 02 టీ 1190 ట్రాక్టర్ యొక్క డ్రైవర్ అయిన జెల్ల మహేందర్, గాగిరెడ్డిపల్లి గ్రామం, టీ ఎస్ 02 యూ డి 9326 డ్రైవర్ అయిన బుర్కి సందీప్ ఇందుర్తి గ్రామం, యజమాని ముక్కెర అనిల్ ఇందుర్తి గ్రామం అనువారిని పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. ఇసుక అనుమతి విషయం లో నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పర చర్యలు తప్పవని ఎస్సై అన్నారు.

# హనుమాన్ భక్తుల కారుకు తప్పిన పెను ప్రమాదం

## -ఆరుగురికి గాయాలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

హనుమాన్ భక్తులు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైన ఘటన జగిత్యాల రూరల్ మండలం తక్కళ్ళపల్లి సమీపంలో చోటుచేసుకుంది. కారు ముందు టైరు ఒక్కసారిగా పేలిపోవడంతో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన హనుమాన్ భక్తులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. వీరంతా స్వామివారి దర్శనం ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న జగిత్యాల రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కారు వేగంగా వెళ్తున్న సమయంలో టైరు పేలడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించారు. బాధితులకు ప్రస్తుతం ఆసుపత్రిలో వైద్యం అందుతోంది. ప్రాణాపాయం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## నేరాలు-దారుణాలు

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

పెద్దపల్లి రూరల్ ఎస్.ఐ మల్లేశ్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యము అయినట్లు పెద్దపల్లి రూరల్ ఎస్.ఐ మల్లేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తారం గ్రామ శివారులోని డి 83 కెనాల్‌లో ఒక వ్యక్తి మృతదేహం గుర్తించారు. మృతుడు నలుపు రంగు రౌండ్ నెక్ టీ షర్టు ధరించి ఉన్నాడని, కుడి చేతికి గోల్డ్ రంగు బ్రాస్లెట్ ఉన్నట్లు ఎస్.ఐ మల్లేశ్ వివరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ వ్యక్తికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిసిన పక్షంలో సమీపంలోని పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషను సంప్రదించాలని లేదా 8712656507, 8712659486, 94919 50993 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్.ఐ మల్లేశ్ కోరారు.

# జగిత్యాలలో ఆర్టీసీ డ్రైవర్‌పై ఆటో డ్రైవర్ దాడి : కేసు నమోదు

జగిత్యాల టౌన్ ప్రభాత్ వార్త:

సైడ్ ఇవ్వలేదన్న నెపంతో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఓ ఆటో డ్రైవర్ బూతు పురాణం విప్పి, భౌతిక దాడికి పాల్పడిన ఘటన జగిత్యాల పట్టణంలో చోటుచేసుకుంది. జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ పి. కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం. వరంగల్ టౌన్ పెరుకవాడకు చెందిన మహమ్మద్ జలీల్, వరంగల్ డిపోలో బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. శుక్రవారం తన విధుల్లో భాగంగా వరంగల్ నుండి నిజామాబాద్ కు బస్సు తీసుకుని బయలుదేరారు. బస్సు జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంగణానికి చేరుకోగానే, వెనుక నుంచి ఆటోలో వస్తున్న ముసుకు ప్రదీప్ అనే వ్యక్తి హారన్ కొట్టాడు. ట్రాఫిక్ కారణంగా సైడ్ ఇవ్వలేదన్న కోపంతో ప్రదీప్ బస్సును వెంబడించి ఆపి, డ్రైవర్ జలీల్‌ను అసభ్య పదజాలంతో దూషించాడు. అంతటితో ఆగకుండా డ్రైవర్‌పై భౌతిక దాడికి దిగి, చేతులతో బలంగా కొట్టాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు జగిత్యాల టౌన్ ఎస్ఐ సుప్రియ కేసు నమోదు చేశారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉందని ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ వెల్లడించారు.

# అత్యాచార యత్నానికి ప్రయత్నించి, చంపుతానని బెదిరించిన వ్యక్తి పై కేసు నమోదు.

వీణవంక,ప్రభాత వార్త :

వీణ వంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన వివాహిత అదే గ్రామములో కూలి పనిచేసుకుంటూ తన కూతురితో నివసిస్తుంది. అదే గ్రామానికి చెందిన మ్యాక లక్ష్మణ్ గురువారం రాత్రి తన ఇంటి తలుపులు కొడుతూ ఎవరని తలుపులు తెరవటం తో లక్ష్మణ్ నాపై అత్యార యత్నానికి పాల్పడుతూ చంపుతానని బెదిరించినందున ,బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి శుక్రవారం తెలిపారు.

IN THE COURT OF HON'BLE IIIrd Addl. DISTRICT & SESSIONS JUDGE, R.R. DISTRICT:: AT. L.B.NAGAR
I.A. No. 702 of 2025
In
O.S. No. 1143 of 2018
Between:
**T. Mallesh Yadav** ...Plaintiff
And
**K. Sri Ram Reddy & others** ...Defendants
To,
**Res No-43-** Vodde Sushma Reddy W/o. V. Ram Reddy, R/o. H.No. 3-3-194, Sawaran Street, Sarojini Hospital, Karimnagar District – 505001, T.S.
**NOTICE**
Take notice that the above plaintiff filed the above I.A against you for impleadment in above case in respect of the suit property i.e., in Sy No: 494 situated at Nadergul Village, Balapur (M), R.R District, for Declaration of Title perpetual Injunction and the above case is posted to **29/4/2026** for your appearance. Make it convenient to appear on **29/4/2026 at 10.30 AM** before the above court either in person or through advocate, otherwise the matter will be decided in your absence.
//BY ORDER OF THE COURT//
**(A. Ramesh Yadav)**
**A. Shobha Rani**
**Advocates**
#14-158, Shamshabad Vill. R.R.Dist., **Cell: 9440097099**
**Counsel for Plaintiff**

# కోరుట్ల వార్త

# ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ చారిత్రాత్మకం

## కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో ఆమోదం పొందిన ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ జవాబు దారీ తనం బిల్లు 2026 చారిత్రాత్మకం అని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. తల్లిదండ్రుల పోషణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావుల ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి, సామాజిక భాధ్యత తోనే ఈ బిల్లు సాధ్యమైనదని కొనియాడారు. సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007, దీనికి తోడుగా అసెంబ్లీ లో ఆమోదించిన ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ బిల్లు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ బిల్లు ఆమోదం తో వృద్ధుల ఆశీస్సులు సీఎం రేవంత్ రెడ్డి పై, ప్రభుత్వం పై ఉంటాయన్నారు. ఈ చట్టంతో ఉద్యోగుల, ఉపాధ్యాయుల, అధికారుల తల్లి దండ్రులకు సత్వర న్యాయం జరుగుతుందని, అమ్మా నాన్నలను పట్టించుకోని అన్ని వర్గాల కొడుకులకు, కూతుర్లకు, వారసులకు సైతం సత్వర న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తమ అసోసియేషన్ తరపున కోరారు. అనంతరం సీనియర్ సిటిజెన్స్ సంఘం భవన ప్రహరీగోడ , గేటు కు రూ. 3లక్షలు నిధులు మంజూరు ప్రతులను నర్సింగరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, సీనియర్ జిల్లా ఉపాధ్యక్షులు పిసి. హన్మంత్ రెడ్డి, ఎండి. యాకూబ్, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, కోశాధికారి నల్ల లక్షి ్మ నారాయణ, ఉపాధ్యక్షులు ఎండి. సైఫోద్దీన్, రాజయ్య, వెంకటేశ్వర రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు అన్నం లావణ్య, శీలం వేణు గోపాల్, గడ్డ మీది పవన్, కోరుట్ల డివిజన్ కార్యవర్గ సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు, కోరుట్ల, కథలాపూర్, మేడి పల్లి మండలాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కో ఆప్షన్ల ఎన్నికకు నోటిఫికేషన్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్ ప్రకారం కో ఆప్షన్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానం లేదా అనుభవం కలిగి యున్న ఇద్దరు, సభ్యులను, అల్ప సంఖ్యాక వర్గమునకు చెందిన ఇద్దరు సభ్యులను ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకు సంబందించి ఆసక్తి అర్హత కలిగిన వ్యక్తులు ఈ నోటిఫికేషన్ వెలువడిన ఈ నెల 4 నుండి 10 శుక్రవారము సాయంత్రం 5 గంటలలోపు పూర్తి వివరములతో కమీషనర్, పురపాలక సంఘంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏడు రోజుల గడువు ముగిసిన పిదప దరఖాస్తులు స్వీకరించబడవని, ఇందుకు సంబందించిన పూర్తి వివరములు మున్సిపల్ ఆఫీసు కోరుట్ల నోటీసు బోర్డు నందు పొందుపరుచామన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

భీమారం, ప్రభాతవార్త:



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని గల్ఫ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి పేర్కొన్నారు. భీమారం మండలం ఒడ్యాడ్ గ్రామంలో బొమ్మెన హారిక ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ లబ్దిదారు కుటుంబానికి నూతన వస్త్రాలను సంప్రదాయబద్ధంగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి కాలయాపన చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు గృహాలు కల్పించాలనే లక్ష ్యంతో ప్రతి నియోజకవర్గంలో 3500 కుటుంబాలకు ఇళ్లను మంజూరు చేసి వారి సొంతింటి కలను నెరవేర్చిందని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఇళ్లను మంజూరు చేసి పేదలకు అండగా నిలుస్తామని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ఉపసర్పంచ్ మంతెన భారత రాజేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సూరు మహేష్, అవ సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురకంటి రాజేశం, గ్రామశాఖ అధ్యక్షులు దువాస గంగాధర్, నాగం మల్లేశం, మ్యాకల మహేష్, బట్టు గంగారెడ్డి, భీమయ్య, గంగారాం, బక్కూరి నరేష్, లబ్దిదారు బొమ్మెన హారిక కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గా రాజేంద్రప్రసాద్

కోరుట్ల, ప్రభాతవార్త :



అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ , జైపూర్ రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన సందర్భంగా 202627 అలయనిస్టిక్ సంవత్సరమునకు గాను ఇంటర్నేషనల్ డైరెక్టర్ గా కోరుట్ల కు చెందిన సామాజిక సేవకులు, ప్రముఖ సీనియర్ న్యాయవాది అలై కటుకం రాజేంద్రప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎన్నికల అధికారి, ఇంటర్నేషనల్ ఫాస్ట్ ప్రెసిడెంట్ అలై అవినాష్ చంద్ర ఒరి జీ ప్రకటించారు. ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ బాలాజీ శాస్త్రి మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అలై కటుకం రాజేంద్రప్రసాద్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం కటుకం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ అలై బి. తిరుపతి రాజు , అంతర్జాతీయ అధ్యక్షులు బాలా జీ శాస్త్రి లకు కృతజ్ఞతలు తెలుపుతూ అలయన్స్ లీడర్స్ కు , సభ్యులకు అందుబాటులో ఉంటూ, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మరింత సేవ కార్యక్రమాలు నిర్వహింప జేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. రాజేంద్రప్రసాద్ ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా న్యాయవాదులు డి.వేణు కుమార్, అవధూత రజనీకాంత్, గోనె రాజేష్ ఖన్నా, అలయన్స్ క్లబ్ ప్రతినిధులు కటకం సురేందర్, బండ్ల గజానన్నద, పాత రవీందర్, కటుకం జగదీష్, అడ్లగట్ల సత్యనారాయణ, చాట్ల మహేష్, పేడిమల్ల రాజు, గోనె శ్రీహరి, కైరంకొండ రాజ గంగాధర్ తదితరులు అభినందించారు.

## వివాహానికి ఆర్థిక చేయూత

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన పెండెల సుగుణ కుమారుడు నరేష్ విష్ణుప్రియ వివాహం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో జరిగింది. వీరి వివాహనికి ఆర్థికచేయుత అవసరం వుందని మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ అడ్వైసరీ కమిటీ మెంబర్ భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి రూ.5వేలు, మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు రూ.5వేలు, ఏఎంసీ డైరెక్టర్ బలగం రాజేష్, రాజేందర్ 25కేజీ ల బియ్యం అందించి వారి వివాహని కి అండగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలుమాట్లాడుతూ ఇలాంటి సహాయలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతు అశోక్, ఉర్మడ్ల హన్మాండ్లు, అంకం శ్రీనివాస్, భూమల్ల మల్లేష్, బద్దిఅంజయ్య, మ్యాకల రాజు, మేదరి శ్యాం, మెట్టు ప్రకాష్, సామల్ ఆశన్న, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు .

## మూడేళ్లకోసారి సెప్టిక్ ట్యాంక్ శుభ్రం తప్పనిసరి

### నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

### రామగుండం కమిషనర్ హెచ్చరిక

గోదావరిఖని, ప్రభాత వార్త:



నగర పరిధిలోని ప్రతి సెప్టిక్ ట్యాంక్‌ను మూడు సంవత్సరాలకోసారి తప్పనిసరిగా శుభ్రం చేయాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ నోటిఫికేషన్ జారీ చేశారు. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రొహిబిషన్ ఆఫ్ ఎంప్లాయ్మెంట్ యాజ్ మాన్యువల్ స్కావెంజర్స్ అండ్ దెయిర్ రిహాబిలిటేషన్ (పిఈఎంఎస్ఆర్) చట్టం–2013 ప్రకారం సెప్టిక్ ట్యాంక్‌లలోకి మనుషులు ప్రవేశించి శుభ్రం చేయడం పూర్తిగా నిషేధమని కమిషనర్ స్పష్టం చేశారు. యాంత్రిక పద్ధతుల ద్వారానే శుభ్రపరిచే పనులు చేపట్టాలని సూచించారు. సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరిచే సేవలు పొందేందుకు టోల్ ఫ్రీ నంబర్ 14420 లేదా కాల్ సెంటర్ నంబర్ 9392483959 కు ఫోన్ చేయవచ్చు. అలాగే వాట్సాప్ ద్వారా కూడా సమాచారం అందించవచ్చని తెలిపారు. ఇంకా, సెప్టిక్ ట్యాంక్‌ల రూపకల్పన, నిర్మాణం, స్థాపన భారత ప్రమాణాలు "ఐఎస్ 2470" ప్రకారం ఉండాలని పేర్కొన్నారు. నగర పరిధిలోని నివాసితులు, మేసన్లు, కాంట్రాక్టర్లు ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన పక్షంలో సంబంధితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ప్రజలు స్వచ్ఛతపై బాధ్యతగా వ్యవహరించి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు.

### గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించిన

# జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ బి.ప్రకాష్

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:!!

జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ అధికారి!!డాక్టర్ బొల్లం ప్రకాష్!!ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచి, రైతులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 10 నుండి ఏప్రిల్ 9 వరకు జిల్లావ్యాప్తంగా ఈ టీకాల కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. గాలికుంటు వ్యాధి అత్యంత ప్రమాదకరమైన వైరస్ వ్యాధి అని, దీనివల్ల పశువులకు తీవ్ర జ్వరం రావడం, నోటిలో పొక్కులు ఏర్పడి సొంగ కారడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. సకాలంలో టీకాలు వేయించకపోతే పశువులు మేత మేయలేక మరణించే ప్రమాదం ఉందని, కావున పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పశువులను కాపాడుకోవాలని కోరారు. పొలాస గ్రామంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 28 తెల్ల పశువులకు, 354 గేదెలకు కలిపి



మొత్తం 382 పశువులకు టీకాలు వేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి. నరేష్, కల్లెడ ఇన్చార్జి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ తిరుపతి గౌడ్, వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్, లైవ్‌స్టాక్ అసిస్టెంట్లు విశాల్, నరేష్, జ్యోతి, గ్రామ సర్పంచ్ మిల్కూరి శంకరయ్య, ఉప సర్పంచ్ తిరుపతి, కార్యాలయ సిబ్బంది రాములు, రాజు, గంగయ్య, వెంకటమ్మ, స్థానిక పాడి రైతులు పాల్గొన్నారు.

## నృత్య ప్రదర్శనకు అవార్డు దక్కడం అభినందనీయం

**నృత్య కళాకారులను అభినందించిన జువ్వాడి.**

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు.**

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** మెటుపల్లికి చెందిన చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనకు అవార్డు దక్కడం ఎంతో గర్వించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా అరుణాచలం దేవస్థానం సౌజన్యంతో రాష్ట్ర స్థాయి నృత్య ప్రదర్శన పోటీలు అరుణాచలం దేవాలయంలో నిర్వహించగా.. మెట్ పల్లి పట్టణానికి చెందిన నటరాజ నృత్య కళానియం నుండి పదిమంది చిన్నారులచే నృత్య ప్రదర్శన నిర్వహించి ప్రతిభ కనబరిచినందుకు గాను నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు బంగారు పథకాలతో సన్మానించారు. పట్టణంలో నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను,నృత్య శిక్షకులు భూపతి ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు శుక్రవారం



కలిసి అభినందనలు తెలిపి, సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లు నునుగొండ నరేష్,మాసుల ప్రవీణ్,పట్టణ స్వర్ణకార,సిల్వర్ జువెల్లర్ అసోసియేషన్,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వంగల మహేష్, తోగిటి రమేష్, మైలారపు రాంబాబు, స్వర్ణకార,వ్యాపార సంఘం నాయకులు కోటగిరి దశరథం,తోగిటి విద్యాసాగర్,మల్యాల శేఖర్, కలికోట లక్ష్మణ్,గాలిపెల్లి నాగరాజు,కోటగిరి తిరుమల చారి,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్,నాయకులు తుమ్మనపల్లి రాజు,జాజాల రాజగోపాల్,నాయిని సురేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## వల్భాపూర్‌లో..... ప్రభుత్వ బోరు వాడుకొనేది ఒక్కరే ?

**వీణ వంక,ప్రభాత వార్త:**

వీణవంక మండలము వల్భాపూర్ గ్రామములో ప్రభుత్వ నిధులతో వేసిన బోరు ను ఒకే వ్యక్తి వాడుకోవడం చర్చనీయంగా మారింది.ప్రభుత్వం గ్రామములో నీటి ఎద్దడిని గమనించి,వేసవి లో గ్రామ ప్రజలు తాగు నీటికి ఇబ్బంది పడద్దని,వేల రూపాయలు వెచ్చించి,చేతి బోరు వేయిస్తే,తన సొంత బోరు వలె,మోటార్ ఫిట్ చేసి వాడుకోవడం ఏమిటని,గ్రామస్థులు వాడ వాడ న చర్చించుకుంటున్నారు.ఇంతటి సాంకేతిక విప్లవం పెరిగిన రోజుల్లో ,అధికారుల పారదర్శక పాలనలో సహితం అధికారుల ,గ్రామ ప్రజల కనులు కట్టి,ప్రభుత్వ బోరు నుండి త్రాగు నీటినీ వాడుకోవడం మండల అధికారులు ,ప్రజా ప్రతినిధులు ఆలోచించాల్సిన విషయం అన్ని గ్రామాల వాసులు వాపోతున్నారు.మండల వ్యాప్తంగా త్రాగునీటి బోర్లను కొందరు వ్యక్తి తమ స్వార్థానికి తీసివేయడం,లేక తన అవసరాలకు ఇష్టానుసారంగా



వాడుకోవడం జరుగుతుందని ,జిలా,మండల,గ్రామ అధికారులు వెంటనే మేల్కొని ,ప్రభుత్వ బోరు ను సొంతానికి వాడుకుంటున్న వారిపై, వాల్టా చట్టాన్ని అనుసరిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అపర భద్రాద్రిలో చంద్ర రథోత్సవానికి(పెద్ద రథం) అంతా సిద్ధం....

**ఇల్లందకుంటలో విస్తృత ఏర్పాట్లు భారీ సంఖ్యలో హాజరుకానున్న భక్తులు.... .**

**.ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు...**

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



అపర భద్రాద్రిగా ప్రసిద్ధికెక్కిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా అత్యంత ముఖ్య ఘట్టం చంద్ర రథోత్సవం (పెద్ద రథం) నిర్వహణకు దేవస్థానం కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, ఆలయ కార్యనిర్వాహణ అధికారి కందుల సుధాకర్ కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తుల కోసం క్యూలైన్లు, ఎండ నుండి రక్షణకు వైట్ పాండాలు, త్రాగునీటి సదుపాయం, ప్రాథమిక వైద్య సేవలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.శుక్రవారం రాత్రి 11 గంటల నుండి శనివారం మధ్యాహ్నం 3 గంటల వరకు స్వామివారు చంద్రరథంపై ఆశీనులై భక్తులకు దర్శనమివ్వనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 4 గంటల తరువాత ఒగ్గు కళాకారుల ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. తరువాత భక్తుల జయజయధ్వానాల మధ్య పెద్ద రథోత్సవం దేవస్థానం మాడవీధుల గుండా ఘనంగా ఊరేగింపుగా సాగనుంది.ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కరుణాకటాక్షాలు పొందాలని ఆలయ అధికారులు కోరారు. దేవస్థానానికి అన్ని ప్రాంతాల నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోడిశాల పరమేష్ కిరణ్ చిరంజీవి గోపాల్ కిషన్ ఆలయ అధికారులు మోహన్ సురేందర్, మల్లారెడ్డి గ్రామ ప్రజలు రామ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.




## మున్నూరు కాపుల సంక్షేమమే ద్యేయం

**జిల్లా మున్నూరు కావు సంఘం అధ్యక్షులు సత్యనారాయణ.**



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** మున్నూరు కాపుల సంక్షేమమే ద్యేయంగా అందరం కలిసి కట్టుగా కృషి చేస్తామని జిల్లా మున్నూరు కాపు సన్గఘ అధ్యక్షులు చెదలు సత్యనారాయణ అన్నారు.పట్టణంలో మున్నూరు కాపు సంఘంలో జిల్లా మున్నూరు కాపు కార్యదర్శిగా మండలంలోని వెల్లుల్ల గ్రామానికి చెందిన కోల రాజేందర్ ను శుక్రవారం నియమించి,నియామక పత్రాన్ని రాజేందర్ కు అందజేశారు.నూతన జిల్లా మున్నూరు కాపు కార్యదర్శిగా నియమితులైన కోల రాజేందర్ ను ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్, నాయకులు అభినందించారు.తనను జిల్లా కార్యదర్శిగా నియమించిన జిల్లా అధ్యక్షుడి కి రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్,మున్నూరు కాపు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్,నాయకులు గురిజల రాజారెడ్డి,శంకర్ మహేందర్,బాస ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి సంఘ అధ్యక్షులు కోరే రమేష్,సంఘ సభ్యులు పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరిపారు.అనంతరం ఆయన చేసిన సేవలను తెలంగాణ కోసం పోరాడిన త్యాగాలను గుర్తు చేశారు.ఈకార్యక్రమంలో కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు కోరే రమేష్,ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్,గడ్డం మల్లేష్, కోరే జైపాల్,కోట నరసింహులు,కౌడే ప్రసాద్, చిన్న గంగారాం,సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎఅంబేద్కర్ జయంతోత్సవ కమిటి చైర్మన్ గా సురేందర్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



ఈనెల 14న హుజురాబాద్ లో నిర్వహించే అంబేద్కర్ 136 వ జయంతోత్సవ కమిటి చైర్మన్ గా ఆడెపు సురేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం హుజురాబాద్ క్లబ్ లో ఎన్నికల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కమిటి అధ్యక్షులు మారేపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు ఇల్లందుల సమ్మయ్య, బొరగాల మొగిలి, మహమ్మద్ ఖాలీక్ హుస్సేన్, నాయకులు రుద్రారపు రామచంద్రం, ఆలేటి రవీందర్, తాళ్లపల్లి రమేష్, చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం, డాక్టర్ తడికమల్ల శేఖర్, మల్లయ్యా, రాహుల్, సారయ్యా, సందెల వెంకన్న, సిరిపాటి వేణు, అమరేందర్ గౌడ్, వై. పుష్పలత, రాధ, ప్రియదర్శిని పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రిని సన్మానించిన చైర్మన్

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి శుక్రవారం హైదరాబాదులో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణతో మున్సిపల్ చైర్మన్ లింబాద్రి కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు పోల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**

మండలంలోని పాలంపేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు గ్రామంలోని అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో శుక్రవారం శంకుస్థాపన చేశారు. పాలంపేట బస్టాండ్ సెంటర్ వద్ద విగ్రహ ప్రతిష్టాపన చేస్తున్నట్లు అంబేద్కర్ యూత్ సభ్యులు పుల్యాల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అంబేద్కర్ యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిపోవడం కాదు ప్రజల కోసం పని చేస్తా

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

ప్రజల కోసం అహర్నిశలు పని చేస్తూ అందుబాటులో ఉండటాడనే నమ్మకముతో నన్ను గ్రామ సర్పంచ్ గా గెలిపించారని వల్లంపట్ల సర్పంచ్ నేరెళ్ల విజయ్ సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామములోజరిగిన గ్రామ సభలోప్రభుత్వం ద్వారా పథకాలు లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించామని తెలిపారు. కానీ ముగింపు సందేశం అనంతరం గ్రామానికి చెందిన కొందరు నాయకులు కావాలని గొడవకు దిగడం బాధాకరమన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలి కాని లేనిపోని గొడవలు



చేస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవని సర్పంచ్ తెలిపారు. ఇది ఇలా ఉండగా గ్రామములో జరుగుతున్న అన్యాయం, అక్రమాలపై ప్రశ్నించడం తప్పా అని పలువురు నాయకులు సూచించారు. మహిళలకు ఉపయోగపడే భవనాన్ని రోడ్డుకు తక్కువ ఎత్తులో నిర్మిస్తే వర్షాకాలములో నీట మునిగే అవకాశం ఉంటుందని, అలాంటి వాటిని ప్రశ్నించడం తప్పేలా అని నాయకుడు వెంకట నర్సింహా రెడ్డి విమర్శించారు. గ్రామములో నెలకొన్న రెండు

సిరిసిల్ల వార్త

## కన్నుల పండువగా గరుడ సేవ మహోత్సవం

### మహోత్సవంలో పాల్గొన్న వేలాది భక్తులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



శ్రీ సీతారామస్వామి నామస్మరణ మార్మోగింది. గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ సీతారామస్వామి గరుడ సేవా మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా కన్నుల పండువగా సాగింది. శ్రీరామనవమి నుండి ఆలయంలో మొదలైన బ్రహ్మోత్సవాల 8వ రోజు ఆలయం నుండి బయలుదేరిన స్వామి వారిని గరుడ సేవ మహోత్సవం పై ప్రజల దర్శనానికి పురవీధుల గుండా ఊరేగించారు. ముందుగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గరుడ సేవ మహోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళ హారతులతో పాటు స్వామివారికి కట్న కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం జరగనుంది. గరుడ సేవ మహోత్సవం పురస్కరించుకొని వచ్చే భక్తులకు పలువురు గ్రామస్తులు మంచినీరు మజ్జిగ సౌకర్యం కల్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో పలు దుకాణాలు వెలసి గ్రామంలో జాతర సందడి నెలకొంది. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

## కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తె మెట్టెలు అందజేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన పాడి రైతు పల్లె కమలాకర్ రెడ్డి పద్మ దంపతుల కుమార్తె అంజలి వివాహానికి కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలోశుక్రవారం పుస్తె మట్టెలు అందించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ వెంకటరాం రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ డైరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు రైతుల కోసం అందిస్తున్నదని అన్నారు. అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం కింద పాడి రైతు కుమార్తె కి పుస్తె మెట్టెలు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీపి అధ్యక్షులు అబ్బు పద్మ నర్సింహారెడ్డి, కార్యదర్శి రాజిరెడ్డి, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యములో పాల్గొన్న ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని వల్లంపట్ల గ్రామ మాజీ ఎంపీటీసీ ఎలగందుల బాలయ్య మనవడు కార్తీక్-కీర్తనల వివాహానికి స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కరీంనగర్ లోజరిగిన శుభ కార్యములో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపిపి రమణారెడ్డి, సర్పంచ్ నేరెళ్ల విజయ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్, పసుల వెంకట్, మ్యాకల శ్రీనివాస్, గజ్జెల రాజశేఖర్, ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, బంగారు అంజి, మామిడి నర్సయ్య, వీరేశం ఉన్నారు.

## దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాటములో అమరుడు దొడ్డి కొమురయ్య అని పలువురు నాయకులు కొనియాడారు. మండలములోని పొత్తూరు గ్రామములో జయంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోగుంటి పాపయ్య, మొండయ్య, వెంకటి, ఈరు లింగయ్య పోలే కొమరయ్య, ఒట్టే మహేష్, గుంటి మహేష్ ఒట్టే రాములు, వార్డు సభ్యుడు గుంటి మల్లేష్ పాల్గొన్నారు.

## ఏఐఎంకెఎస్ జాతీయ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



ఏప్రిల్ 4,5 తేదీలలో గుంటూర్ లో జరిగే ఏ ఐ కె ఎం ఎస్ జాతీయ జనరల్ కౌన్సిల్ ను జయ ప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిల్లి లచ్చయ్య, ఎషిక మారుతి పేర్కొ న్నారు. శుక్రవారం కరపత్రం ఆవిష్కరించారు. దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం పరిస్థితులపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. కావున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు దుర్గపు వీరస్వామి, స్వామి రెడ్డి, అనిల్, బండి మల్లయ్య, నారాయణ, ఉమాపతి పాల్గొన్నారు.

## సుందిళ్ల శ్రీ లక్ష్మీనృసింహ స్వామిని దర్శించుకున్న అంతర్గాం తాసిల్దార్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని అంతర్గాం గ్రామంలోని శ్రీ నూకాంబిక అమ్మవారి ని, అంతర్గాం తహ శీల్దార్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ ఉమాదేవి దంపతులు శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా సుందిళ్ల నరసింహ స్వామి ఆలయ చైర్మన్ కోర కొప్పుల సత్యనారాయణ గౌడ్ అంతర్గాం తహశీల్దార్ తూమ్ రవీందర్ పటేల్ ఉమాదేవి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించాగా ఆలయ అర్చకులు రుద్రపట్ల జయంతి శర్మ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతర్గాం తాసిల్దార్ రవీందర్ పటేల్ మాట్లాడుతూ ఎక్కడ విధులు నిర్వహించిన అక్కడ ఉన్నటువంటి ప్రజలే నా కుటుంబం అనుకొని అక్కడి ప్రజల కోసం మా దంపతులం తప్పకుండా పూజలు నిర్వహించడం జరుగుతుందని దీనిలో భాగంగానే శ్రీ నూకాంబిక అమ్మవారి ని, సుందిళ్ల లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకొని వారి అనుగ్రహంతోజిల్లాలోని ప్రజలు వారి కుటుంబ సభ్యులు అందరూ పాడిపంటలతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ,అష్ట ఐశ్వర్యాలు కలిగేలా ఆ దేవానదేవతలు వీరందరిపై అనుగ్రహం ఆశీస్సులు ఉండాలని కోరారు.

## ఇండేన్ గ్యాస్ ఏజెన్సీపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

ముస్తాబాద్ ప్రభాతవార్త:



డీజిల్, పెట్రోల్, గ్యాస్ కొరత ఉందని సోషల్ మీడియా లో ప్రజలు దుష్ప్రచారాలు చేశారు. ఈ అంశాన్ని ఉద్దేశించి మండల ఎస్సై గణేష్ డీజిల్, పెట్రోల్, గ్యాస్ కొరత లేదు, సరిపడా స్టాక్ వుందని, ఎవరైనా సోషల్ మీడియాలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ పై వదంతులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని ఎస్సై తెలిపిన, మండలములో వున్న సరోజా ఇండేన్ గ్యాస్ పై కొందరు కావాలనే కక్ష్యసాధింపు చర్యల్లో భాగంగా గ్యాస్ మాఫియా అంటూ వదంతులు చేస్తూ హోటళ్లకు, ఇతరులకు గ్యాస్ ను అక్రమంగా విక్రయిస్తున్నారని అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఇండేన్ గ్యాస్ యజమాని వివరణ తీసుకోకుండా కొన్ని పత్రికల్లో కథనాలు వ్రాయడం చాలా బాధాకరమని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలములో గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ ను పంపిణీ చేస్తున్నాము. మాపై కావాలనే కక్ష్యపూరితంగా పత్రికల్లో కథనాలు, సోషల్ మీడియాలో వదంతులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని దామోదర్ రావు అన్నారు.

## రేపాకలో గ్రామ దేవతకు బోనాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త :

మండలములోని రేపాక గ్రామంలో శుక్రవారం మహిళలు పోచమ్మకు బోనాలు సమర్పించారు. గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి డప్పు చప్పుళ్లతో ఊరేగింపుతో వెళ్లి అమ్మ వారికి నైవేద్యం సమర్పించారు. గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని మొక్కులు అప్పగించుకున్నట్లు మహిళలు పేర్కొన్నారు.



# పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

### -ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారమవుతోందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల మండలం రూరల్ అనంతారం గ్రామానికి చెందిన లబ్ధిదారులు షేక్ సాధుల్లషేక్ ఇమామ్ భీ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడంతో,నేడు నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, వారికి కానుకగా చీరను అందజేశారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గానికి రికార్డు స్థాయిలో ఇళ్లను మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఇప్పటికే జగిత్యాల పట్టణంలో 4500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించామని,అర్హులైన ప్రతి ఒక్కరికీ రెండవ విడతలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వంతో కలిసి



పనిచేస్తూ జగిత్యాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య,మున్సిపల్ చైర్మన్ వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, సర్పంచ్ బత్తిని రవీణ మహేష్,ఉప సర్పంచ్ సునంద,వివిధ వార్డుల సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అదనపు కలెక్టర్ బిఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుశుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 99వ జయంతి కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూదొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని తెలిపారు. అణచివేతలకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. కొమురయ్య చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు.ప్రజల హక్కులు, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి అమరుడిగా నిలిచారని పేర్కొన్నారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన మహా యోధుడని కొనియాడారు. ఆయన చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు.మహనీయులను కులం, వర్గం అనే పరిమితుల్లో చూడకుండా వారి ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ అధికారి సునీత, బీ.సీ సంఘాల ప్రతినిధులు, వివిధ స్థాయిల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో కానరాని పాలనాధికారులు!

- సర్టిఫికెట్ల కోసం గ్రామీణుల ఇబ్బందులు
- అటు పల్లెల్లో ఇటు ఆఫీస్‌లో దొరకని అధికారులు
- భూ సమస్యలు, ధ్రువీకరణ పత్రాల కోసం సతమతం అవుతున్న ప్రజలు

ప్రభాతవార్త కోనరావుపేట:



రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ పరిపాలన అధికారుల(జీపీఓ) నియామకం చేపట్టింది. అయిన ప్పటికీ గ్రామస్థాయిలో పరిపాలన అధికారులు విదులు నిర్వహింనలో పనిచేయాల్సి న అధికారులు గ్రామాల్లో . కాన రాకపోవడం మండల కేంద్రంలో కూడా అందుబాటులోలేకపోవడంతో ఆ గ్రామాల్లోని భూసమస్యలు, ధ్రువీకరణ పత్రాలు జారీ గ్రామస్థాయిలో చేసే ఫిర్యాదుల కోసం మండల కార్యాలయానికి వెళ్లే దుస్థితి నెలకొంది గ్రామ స్థాయిలో పనిచేయాల్సి న జిపిఓ లు మండల కార్యాలయంలో కూడా అందుబాటులో లేకపోవడంతోప్రజలు, ప్రజాప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొనరావుపేట మండలంలో 8 మంది జీపీఓలు ఉండగా మండలంలో 28 గ్రామ పంచాయతీలకు20 రెవెన్యూగ్రామపంచాయతీలు ఉన్నాయి ఇందుకు 8 మంది జిపిఓలు మాత్రమే పనిచేస్తున్నారుగ్రామపంచాయతీకార్యాలయంలో ప్రత్యేక టేబుల్ ఏర్పాటు చేసుకొని ప్రతిరోజు వచ్చి అందుబాటులో ఉండి ప్రజలుకు సంబంధించిన భూసమాస్యలు పరిష్కరించి కుల ఆదాయ వివిధ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి భూ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించలిసింది పోయి అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలు విలపిస్తున్నది జిపిఓ అందుబాటులో లేకపోవడంతో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయి ముఖ్యంగా వీఆర్వోల వ్యవస్థనుపునరుద్దిస్తానని ప్రభుత్వం పరిపాలన అధికారుల పేరుతో కొత్తగా పోస్టింగులు ఇచ్చి విధులు నిర్వర్తించేలా ఆదేశాలు జారీ చేసినప్పటికీ కూడా జీపీఓలు గ్రామాల వైపు చూడటం లేదని విమర్శలు ఉన్నాయి. వారానికి ఒక్కసారి కూడా గ్రామాన్ని సందర్శించిన పాపాన పోలేదు. మండలాలలోని కొందరు జీపీఓలు గ్రామాలను చూడలేదని అసలు గ్రామాలలో జిపిఓ అనే వ్యక్తి ఇప్పటివరకు కొన్ని గ్రామపంచాయతీలకు రాలేదని చూడలేదని ప్రజా ప్రతినిధులు గ్రామస్తులుఆరోపిస్తున్నారు జిపిఈఓ లు చేయవలసిన పనులు వారి విధివిధానాలను ఇప్పటివరకు గ్రామాల్లో తెలియకపోవడం గమనార్హం. జీపీఓలు ఉన్నారా అనే విషయం కొంతమంది సర్పంచులు ప్రజలకుతెలియకపోవడం విడ్డూరం ఈ జీపీఓ వ్యవస్థపై ఇప్పటివరకు కనీసంఅవగాహనకల్పించకపోవడం విడ్డూరం జిల్లా ఉన్నత అదికారులు కానీ ప్రభత్వం కానీ జీపీఓలో గురించి ప్రజలకుతెలియపరచకపోవడం పై పలువురు ఆగ్రహం వ్యక్తం అవుతుంది.

### -పది రోజులుగా జిపిఓ కోసం తిరుగుతున్న

#### -వాకలాంబిక జనార్ధన్ కొండాపూర్

జిపిఓ కోసం మండల కార్యాలయానికి వస్తే గ్రామానికి వస్తున్న అన్నాడు గ్రామానికి కూడా రాలేదు గత పది రోజులుగా తిరుగుతున్న ఇప్పటికి కూడా జిపిఓ ఎవరో ఎక్కడున్నాడో తెలువది కానీ ఫోన్లో మాట్లాడుతూ మీ గ్రామానికి వస్తా అంటున్నాడు మా కుమారుడి పై చదువుల కోసం కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం తిరుగుతున్న కాని పట్టించుకోవడం లేదు జిపిఓ లను గ్రామపంచాయతీలోనే ఉండేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

### -జీపీఓలు గ్రామాల్లో ఉండాలి



#### -తాసిల్దార్ వరలక్ష్మి

జీపీ ఓలు గ్రామ పంచాయతీకార్యాలయంలోనే ఉండాలి సర్టిఫికెట్ విలేజ్ రికార్డులను పరిశీలించి గతంలో వీఆర్వోలు చేసే పనులను జిపిఓ లు చేయాలి ఉదయం గ్రామాలకు వెళ్లి, మధ్యాహ్నం ఆఫీసుకు రావాలి ఆఫీసులో సర్టిఫికెట్ పరిశీలించి ఆన్లైన్ చేయాలి వారికి గ్రామ సమస్యలపై తప్ప వేరే పనులు ఉండవు

# జగిత్యాల వార్త

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త:



సారంగాపూర్ మండలం రేచపల్లిగ్రామానికి చెందిన శోభ, జలేందర్ల , కుమారుడు కోల మయాంక్ (16) బుధవారం రాత్రి ధర్మపురి పట్టణం లో ప్రమాదవశత్తు మరణించగా శుక్రవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అయనతో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు సరళ నాయకులు రామచంద్రారెడ్డి, ఆనంద్‌రెడ్డి, ప్రసాద్ గౌడ్,ఆకుల రాజిరెడ్డి, ఎండీ ఇబ్రహీం,జున్ను రాజేం దర్, నర్సింహారెడ్డి, రమేష్, బేర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి అభిషేక మహోత్సవం

జగిత్యాలరూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలంలోని మోతే గ్రామంలో వెలసిన శ్రీ అభయ



ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వొల్లాల వంశీయుల ఇలవేల్పుగా వెలుగొందుతున్న ఈ ఆలయంలో స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు జరిగాయి.వోల్లాల వంశీయుల కృషిని భక్తులు కొనియాడారు.ముఖ్యంగా వొల్లాల వంశోద్ధారకులు వొల్లాల గంగాధర్ ప్రత్యేక చొరవ తీసుకొని,స్వామివారికి నీడ కల్పించి ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని స్థానికులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్ వొల్లాల సకల కుటుంబ సభ్యులు పాల్గొని స్వామివారికి భక్తిశ్రద్ధలతో అభిషేకాదులు నిర్వహించారు.ఆలయ అర్చకులు, పురోహితులు రుద్రంగి గోపాల కృష్ణ శర్మ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను జరిపించారు. అనంతరం వారు భక్తులను ఆశీర్వదించి, హనుమంతుని కృప అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. లోకమంతా సుభిక్షంగా ఉండాలని, లోక కళ్యాణం జరగాలని భక్తులు మనస్ఫూర్తిగా ప్రార్థించారు.

## రైతుల అభ్యున్నతికి ప్రత్యేక కృషి

### మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి

**చందుర్తి ప్రభాతవార్త:** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు, నూతన వ్యవసాయ పద్ధతులు, కాలానికి అనుకూలంగా వేసే పంటలపై అధ్యయనం చేసేందుకు రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు ప్రాంతాలను సందర్శించేందుకు బయలుదేరి వెళ్లారు, శుక్రవారం చైర్మన్ తోపాటు డైరెక్టర్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు మార్కెట్ యార్డులను సందర్శించుటకు వెళ్లారు, ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతి మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి కోసం ప్రత్యేక కృషి చేస్తామని, రైతులు వ్యవసాయంలో నూతన పద్ధతులు అవలంబించి అధిక దిగుబడును పొందాలన్నారు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,డైరెక్టర్ లు బాణాల లావణ్య రవీందర్ రెడ్డి, ఇందూరి మధు,ఈసరి శ్రీనివాస్,గోపిడి రవీందర్ రెడ్డి,అల్లూరి సంతోష్ రెడ్డి,నాగుల శంకరయ్య,ఏనుగుల లచ్చిరెడ్డి,ఏండి, కరీం తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

# టెంపుల్ చైర్మన్ లక్ష్మణ్ కు కవ్వంపల్లి పరామర్శ...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన తిమ్మాపూర్ మండలం నల్లగొండ శ్రీ లక్ష్మీ ృ నరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మెన్ బండారిపల్లి లక్ష్మణ్ ను మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. శుక్రవారం కరీంనగర్ లోని లక్ష్మణ్



ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే ప్రమాదానికి దారి తీసిన పరిస్థితులు, ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నుస్తులాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ ృ శ్రీ దాబాను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కంది అశోక్ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, నాగరాజు తదితరులు ఉన్నారు. నుస్తులాపూర్ లో... తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ ృ దాబా ను మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్ర ంమంలో దాబా నిర్వాహకుడు నందికొండ శేఖర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేష్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బుదారపు శ్రీనివాస్, ఎస్ కొండల రావు, గోగూరి నరసింహారెడ్డి, పొన్నాల చిరంజీవి, ద్యావ శ్రీనివాసరెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, సంగు వేణు, నందికొండ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో అధికారికంగా ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ఆ



మహానీయుడికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అధికారులు, కురుమ సంఘం ప్రతినిధులు నివాళులర్పించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ ృ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్ తదితరులు పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి మార్గదర్శకుడిగా నిలిచారని, ఆయన త్యాగం ప్రజల హక్కుల కోసం జరిగిన గొప్ప పోరాటానికి ప్రేరణగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన మహానుభావుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, కురుమ సంఘం ట్రస్ట్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎగుర్ల అశోక్, మహిళా అధ్యక్షురాలు కర్రె పావని, మీసా రమాదేవి, బీసీ సంఘం నాయకురాలు గుంటి స్వరూ

# లింగాపూర్ లో పశు వైద్య శిబిరం..

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని లింగాపూర్ గ్రాా్నమలో ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంని గ్రామ సర్పంచ్ మ్యోట సమ్మవ్వ సమ్మయ్య, ఉపసర్పంచ్ తాళ్ల వెంకటేశం ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినిగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కొమ్ము అనిల్,పూర్ణ చందర్, నాయకులు మోట సమ్మయ్య, జిల్లా గొర్ల కాపర్ల సంఘ నాయకులు దాడి ఆంజనేయులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకుందాం..

## ప్రతి ఒక్కరు తరలివచ్చి విజయవంతం చేయాలి

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

ఈనెల 5న ఆదివారం కరీంనగర్లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు 119 జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం తరఫున జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కనీవినీ ఎరగని రీతిలో ఘనంగా జరుపుకుందామని చొప్పదండి ఎమ్మెల్యే, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలకు




సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి ృ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, దళిత సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మీడియాతో మాట్లాడుతూ 5న కరీంనగర్ సివిల్ హాస్పిటల్ పక్కన జగ్జీవన్ రావు విగ్రహం వద్ద నిర్వహించే వేడుకలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు వివిధ గ్రామాల నుంచి దళితులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఆ మహానీయుడికి ఘనంగా నివాళులు అర్పించాలని పేర్కొన్నారు. ఈసారి గతంలో కంటే కనీవినీ ఎరగని రీతిలో ముసు పెన్నడు జరగని విధంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతోత్సవాలను నిర్వహించుకుందామని తెలిపారు. అదేవిధంగా ఈనెల 14వ తేదీన భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుందామన్నారు. ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసమని మహనీయులు పుట్టింది ఏప్రిల్ మాసంలోనేనని పేర్కొన్నారు. ఏప్రిల్ మాసానికి అత్యంత ప్రాముఖ్యత ఉందన్నారు. గ్రామ గ్రామాన దళితులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు.

# కొండపల్కలో ఘనంగా గుడ్ ఫ్రైడే..

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని కొండపలకల గ్రామంలోని చర్చిలో క్రైస్తవులు, భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా పాస్టర్ భాగ్య జయరాజ్ ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఏసుక్రీస్తు సిలువ చేయబడిన రోజును గుడ్ ఫ్రైడే గా క్రైస్తవులు జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దావీద్ జోన శ్రీనివాస్ మోషే డానియల్, రాములు, క్రైస్తవులు పాల్గొన్నారు.





# కరీంనగర్ వార్త

# రసా బసగా మారిన ముల్కనూరు గ్రామసభ ?

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు గ్రామంలో గురువారం రోజున జరిగిన ప్రభుత్వ ప్రజా పాలన గ్రామసభ రసా బసగా జరిగింది. అధికారులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ప్రేక్షక పాత్ర వహించడంతో గొడవ కాస్త పెరిగింది. గ్రామంలో మహిళా స్వశక్తి నూతన భవనాల మంజూరును



రద్దు చేయించారనే విషయంలో పరస్పరం రెండు వర్గాల మధ్య గొడవ తారా స్థాయికి చేరుకుంది. ఒకరిపై ఒకరు అసభ్య పదజాలంతో దూషించుకున్నారు. గ్రామ అభివృద్ధి పై సమీక్ష జరగాల్సి ఉండగా పరస్పర దూషణలతో సభ ముగించారు. ఈ తతంగమంతా వీడియో రికార్డులలో సోషల్ మీడియాలో శుక్రవారం రోజు వైరల్ గా మారింది. ప్రధానంగా గ్రామం లో రాజకీయ పార్టీల మధ్య నెలకొన్న ఘర్షణ వాతావరణమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. సర్పంచ్ పదవి హోదాలో ఉన్న వారు మాత్రమే గ్రామసభలో మాట్లాడాలని, ఇతరులు ఎందుకు మాట్లాడి సభ వాతావరణాన్ని వేడెక్కించి చెడగొడుతున్నారని గ్రామస్తులు ప్రభాత వార్త ద్వారా ఆరోపిస్తున్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లోని గ్రామ సభల్లో ఇదే పరంపర కొనసాగడం గమనార్హం.

# హుజురాబాద్ లో బంద్ సంపూర్ణం

## -- రోడ్డెక్కిన ఎమ్మెల్యే...

## బైక్ ర్యాలీతో హోరెత్తిన వీధులు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లి - గణేష్ నగర్ ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పాటుచేయతలపెట్టిన డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇచ్చిన బంద్ హుజురాబాద్ లో విజయవంతం అయింది. గత 12 రోజులుగా హుజురాబాద్ పట్టణంలో డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటి ఆధ్వర్యంలో నిరసన దీక్షలు జరుగుతున్నాయి.



ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి స్పందన రాకపోవడంతో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ ప్రాంత ప్రజల, రైతుల ప్రయోజనం కోసం డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్ బందుకు పిలుపునివ్వగా అన్ని వర్గాల వారు స్వచ్ఛందంగా బందుకు మద్దతును ఇచ్చాయి. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి బందును సంపూర్ణంగా జరిగే విధంగా చేశారు. పట్టణంలో వందలాది బైకులపై ఎమ్మెల్యే, ఇతర అనుచరులు కూర్చుని పట్టణమంతా ర్యాలీ నిర్వహించారు. చౌరస్తాల వద్ద నినాదాలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, ఇతర సిబ్బందితో కలిసి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలతో కలిసి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరసన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజల నుండి వచ్చే నిరసనను గుర్తించి డంపింగ్ యార్డ్ ఏర్పాటును మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## జమ్మికుంట ఎన్ సి సి ఉపాధ్యాయుడికి ఘన సన్మానం..

**జమ్మికుంట/హుజూరాబాద్,ప్రభాతవార్త :**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.సి.సి. ఉపాధ్యాయుడు మేకమల్ల శ్రీనివాస్ కి ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రం ఫిలిం భవనం లో తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యాన "ఉగాది" పురస్కారం అందుకాగా



ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎన్.సి.సి. రంగంలో విద్యార్థులను నిష్ణాతులుగా తయారు చేస్తూ, గణితం బోధనకు పరిమితమవుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చే విధంగా వ్యవహరిస్తూ జమ్మికుంట (టౌన్) పాఠశాల కు మంచి పేరు తీసుకురావడం పై ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మరియు సహచర ఉపాధ్యాయులు ఒక ప్రకటన లో "హర్షం" వ్యక్తం చేశారు. దేశానికి నిజమైన సైనికులను అందించే దిశగా, క్రమశిక్షణ కు మారు పేరుగా విద్యార్థులు నిలవాలని సన్మాన గ్రహిత యం. శ్రీనివాస్ సూచించారు. యన్.సి.సి. ఉపాధ్యాయుడిగా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ మరింత సేవలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబుతో పాటుగా ఉపాధ్యాయులు యం.సంతోష్, కె.రవీందర్ రెడ్డి, స్రవంతి, యేసుమని,జ్యోతి, శైలజ, లక్ష్మి ౣ, ప్రేమలత, పద్మ, వైశాలి, త్రివేణి, తిరుమల, స్వరూప రాణి, ఎం.స్వామి, రాం. రాజయ్య, కె. సంపత్, సమ్మయ్య, ప్రభాకర్, వరదరాజు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) దొడ్డి కొమురయ్య చిత్రపటాని



పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని తెలిపారు. వెట్టి చాకిరీ, దోపిడీలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి అమరుడైన ఆయన సాహసం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు గోపు తిరుపతి, ఎగిత అశోక్, కోరే రవీందర్, కొమురయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్‌పై సామాజిక పోరు

**-- డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా వేణుగోపాల్ వినూత్న నిరసన...!!!**

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

ప్రజారోగ్యానికి హాని కలిగించే డంపింగ్ యార్డ్ ఏర్పాటును ప్రభుత్వం విరమించుకోవాలని నిరసిస్తూ సామాజిక కార్యకర్త నలుబాల వేణు గోపాల్ వినూత్నంగా సైకిల్ పై ప్రచారం చేస్తూ నిరసన తెలిపారు. హుజురాబాద్




పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా అఖిలపక్ష కమిటి ఆధ్వర్యంలో గత 12 రోజులుగా నిరసన దీక్షలు వివిధ వర్గాల ప్రజలు, నాయకులు చేపడుతుండగా, పట్టణానికి చెందిన సామాజికవేత్త నలుబాల వేణుగోపాల్ సైకిల్ పై డంపింగ్ యార్డ్ వద్దు - ప్రజారోగ్యమే ముద్దు అనే ఫ్లెక్సీతో పట్టణంలోని వీధులన్ని తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. నిరసన దీక్షలు జరిగే ప్రాంతంలో ఉండి ప్రచారం నిర్వహిస్తున్నారు. డంపింగ్ యార్డ్ కు నిరసనగా వినూత్నంగా నిర్వహిస్తున్న ప్రచారాన్ని పలువురు అభినందిస్తున్నారు.

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన ప్రణవ్

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణ పరిధిలోని సిర్సపల్లి శివారులో నిర్మించతలపెట్టిన డంపింగ్ యార్డ్ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ ప్రాంతం వ్యవసా యానికి మూలాధా రమని,



ప్రజల మనోభావాలు అర్థం చేసుకొని, ఈ వేస్ట్ టు ఎనర్జీ యార్డుతో జనాలతో పాటు, వాటి వ్యర్థాల వల్ల పంట పొలాలకు కూడా ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. జనావాసాల మధ్య కాకుండా వేరే చోటుకి దీన్ని మార్చాలని కోరారు. ఈ విషయమై ఇప్పటికే వారంలో రెండవసారి కలిశామని, దీనిపై ఎలాంటి ముందుకు వెళ్లొద్దని, సిఎం దృష్టికి ఈ విషయం తెలపాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపి ఈ విషయమై చర్చిస్తామని భరోసా ఇచ్చారు.

## డంపింగ్ యార్డ్ రద్దుకు మద్దతుగా ముస్లిం నాయకులు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణ శివారులో నిర్మించతలపెట్టిన డంప్ యార్డ్ రద్దుకు పూర్తి మద్దతు ముస్లింలు ప్రకటిస్తున్నట్లు మసీద్, ఈద్గా, కబ్రిస్తాన్ మేనేజ్ మెంట్ కమిటి అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు ఎండి. ముజాహిద్ హుస్సేన్ అన్నారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ మస్జిద్ లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ ఏర్పాట్లు ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. మొండిగా ప్రభుత్వం నిర్మించ తలపెడితే నిరసన ప్రదర్శనలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో ఇస్మాయిల్, అంకూస్, అప్సర్, మెరాజ్, రహీం, సమీర్, వజీర్, వాజిద్, చాంద్ పాషా, అన్సారీ, షాను, అన్ను, షారుక్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.



## హుజూరాబాద్ వార్త

## రోడ్డు ప్రమాదానికి గురైన బిట్ల కిరణ్ ను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోనీ మోత్కులగూడెం కు చెందిన బిట్ల



కిరణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ లో చికిత్స పొంది క్షేమంగా ఇంటికి చేరుకున్న బిట్ల కిరణ్ ను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి,యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.త్వరగా ఆరోగ్యం కోలుకొని ఎప్పటిలా మాతో కలిసి ఉండాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పొనగంటి విష్ణు, బిట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ, కరుణయే.. యేసుక్రీస్తు జీవిత సందేశం

### గుడ్ ఫ్రై డే వేడుకల్లో పాస్టర్ జోజీ

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :**

సమస్త మానవాళికి ప్రేమ పంచాలని, శత్రువుల పట్ల క్షమా గుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు తన త్యాగం ద్వారా మానవాళికి ఇచ్చిన సందేశమని, అందుకే ఈ శుభ దినాన్ని శుభ శుక్రవారంగా చెప్పుకుంటారని పాస్టర్ జోజి అన్నారు. శుక్రవారం జమ్మికుంట మునిసిపాలిటీ పరిధిలో గెత్స మనే ప్రార్థన మందిరంలో గుడ్ ఫ్రై డే సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు ఉదయం నుండి ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త మానవాళి కోసం ఏసుక్రీస్తు సిలువ వేయబడిన శుక్రవారంగా గుడ్ ఫ్రైడే గా క్రైస్తవులంతా కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారని వివరించారు. ప్రతీ ఒక్కరూ తోటి వారి పట్ల ప్రేమానురాలతో ఉండాలని, జాలి, దయ, కరుణ అనే మార్గాల్లో పయనించాలని ఏసుక్రీస్తు మానవాళికి దారి చూపించారని తెలిపారు. ప్రపంచానికి శాంతిని పంచేందుకు ఏసుక్రీస్తు త్యాగం చేశారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు కొండయ్య, రామనాథం, మొగిలిలు పాల్గొన్నారు.



## ప్రజాపాలన పేరుతో ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేస్తుంది.

### . సిపిఎం నాయకులు..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :**

ప్రజా పాలన పేరుతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయడం తప్పితే ప్రజలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించడం లేదని సిపిఎం పార్టీ జమ్మికుంట పట్టణ కార్యదర్శి దండిగారి సతీష్ ఆరోపించారు. జమ్మికుంట పట్టణానికి సంబంధించిన 30 వార్డులో పారదర్శకంగా వార్డు సభలు నిర్వహించలేదని మొక్కుబడి కార్యక్రమంగా నిర్వహించారని పట్టణంలోని అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, ఏయే వార్డులలో ఏ సమస్యలు ఉన్నాయో ఈ వార్డు సభల సందర్భంగా గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ఆ వార్డులో ఉన్న ప్రజలను భాగస్వామ్యం చేయాలని అలా కాకుండా 99 రోజుల ప్రణాళిక అంటూ మొక్కుబడి కార్యక్రమంగా ఒకే పార్టీకి సంబంధించిన కార్యకర్తలు లేదా ఆయా కౌన్సిలర్ల కనుసన్నాలలో మాత్రమే వార్డు సభలు నిర్వహించారు తప్పితే, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకున్నటువంటి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆ పార్టీకి సంబంధించిన మున్సిపల్ చైర్మన్ కానీ, కౌన్సిలర్లు కానీ అంతగా పట్టింపు లేనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ సమస్యలు అలాగే కోతుల బెడద, ప్రధాన గాంధీ చౌరస్తా మోతుల



గూడెం చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యలు, ఎండాకాలం వస్తున్న సందర్భంలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్య, గత ప్రభుత్వంలో నిర్మాణం చేసిన ఇండ్లను మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం వార్డులో ఎవరి ఇష్టానుసారం వారు అక్రమన చేసుకొని ఇండ్లకు తాళాలు వేసుకుంటున్న చూసి చూడనట్లు వివరిస్తున్న మున్సిపల్ శాఖ మరియు రెవెన్యూ శాఖ అధికారులు, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి కేటాయించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మంగళవారం వారసంత టెండర్ పూర్తయి, మున్సిపాలిటీకి 40 నుండి 50 లక్షలు ఆదాయం వస్తున్నప్పటికీ వారసంతలో మాత్రం ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా కాంట్రాక్టర్లు పాలకవర్గాలతో కుమ్మక్కై వినియోగదారులను అమ్మకం దారులను, తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. స్థానికంగా ఉన్న సమస్యలపై పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ప్రజల్ని సమీకరించి ఆందోళన పోరాటాల దిగుతామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వద్దూరి కిషోర్, గద్దం శోభన్ లు పాల్గొన్నారు.

# గోదావరిఖని కాల్పుల బాధిత కుటుంబానికి న్యాయం ఎప్పుడూ?

### 41 ఏళ్లుగా ఎదురుచూస్తున్న పుట్ట నారాయణ కుటుంబం

### ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి

**గోదావరిఖని, ప్రభాత వార్త:**



1978లో జరిగిన గోదావరిఖని పోలీస్ కాల్పుల ఘటనలో ప్రాణాలు కోల్పోయిన సింగరేణి కార్మికుడు పుట్ట నారాయణ కుటుంబం ఇప్పటికీ న్యాయం కోసం ఎదురుచూస్తోంది. తాజాగా కుటుంబ సభ్యుడు పుట్ట రాజన్న తెలంగాణ ముఖ్యమంత్రిని ఆశ్రయిస్తూ వినతి పత్రం సమర్పించారు. వివరాల ప్రకారం, రామగుండం డివిజన్ పరిధిలోని జిడికె6 ఇంక్లైన్‌లో కోల్ పిల్లర్‌గా పనిచేస్తున్న పుట్ట నారాయణ 1978 ఏప్రిల్ 5న విధులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద జరిగిన పోలీస్‌ప్రజల ఘర్షణలో చిక్కుకున్నాడు. ఆ సమయంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనకు పూర్వాపరాలు పరిశీలిస్తే, అదే సంవత్సరం మార్చి 29న హైదరాబాద్‌లో చోటుచేసుకున్న రమీజాబీ ఘటన రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహాన్ని రగిలించింది. ఆ నిరసనల భాగంగా ఏప్రిల్ 5న గోదావరిఖనిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొని, చివరకు పోలీస్ కాల్పులకు దారి తీసింది. పుట్ట నారాయణ మృతి అనంతరం కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. అప్పటి ఉమ్మడి ప్రభుత్వం పోలీస్ శాఖ తప్పిదంగా గుర్తించి, నష్టపరిహారం, సింగరేణిలో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, 41 ఏళ్లుగా ఆ హామీలు అమలులోకి రాలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులు, జిల్లా కలెక్టర్, సింగరేణి యాజమాన్యానికి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఫలితం లేకపోయిందని పుట్ట రాజన్న తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ కుటుంబంలోని ఒకరికి సింగరేణి లేదా ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు 5 ఎకరాల వ్యవసాయ భూమి, తగిన నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. దశాబ్దాలుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న ఈ కుటుంబానికి ప్రభుత్వం స్పందిస్తుందా? లేక మరింత కాలం వేచి చూడాల్సి వస్తుందా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# అక్రమ కేసులకు జైళ్లకు భయపడే ప్రసక్తే లేదు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ హెచ్చరిక

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

అక్రమ కేసులకు జైళ్లకు భయపడే ప్రసక్తే లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ అన్నారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామ స్మశాన వాటిక కోసం పోరాడి అక్రమ కేసులతో జైలుకు వెళ్లి వచ్చిన సిపిఎం నాయకులు కల్లెపల్లి అశోక్, కుమ్మరి నవీన్‌లను శుక్రవారం ఆయన కలిసి పోరాట స్పూర్తిని అభినందించారు. ఈ సందర్భంగా జాన్ వేస్లీ మాట్లాడుతూ రాఘవాపూర్ స్మశాన వాటికలో నిర్మిస్తున్న సోలార్ ప్రాజెక్టును వేరొక చోటికి మార్చాలని శాంతియుతంగా పోరాడుతున్న నాయకులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడాల్సిన పోలీసులు రాజకీయ నాయకుల అండతో చట్టాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. నిస్వార్థంగా ప్రజల కోసం పోరాడే కమ్యూనిస్టు నాయకులపై



దొంగ కేసులు పెడితే భవిష్యత్తులో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జైలుకు వెళ్లి వచ్చిన నాయకులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు భూపాల్, బండ రవికుమార్, శోభన్, ముత్యం రావు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త



## వారధి సొసైటీ ద్వారానే అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ

### పెద్దపల్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వారధి సొసైటీ ద్వారానే అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ జరుగుతుందని పెద్దపల్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికే ఏజెంట్లను నమ్మి నిరుద్యోగులు మోసపోవద్దని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలను కేవలం వారధి సొసైటీ ద్వారానే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో భర్తీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఉద్యోగ ఆశావహులు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న వారధి కార్యాలయంలో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఏదైనా ఉద్యోగ అవకాశం ఉన్నప్పుడు వారికే నేరుగా సమాచారం అందుతుందని వివరించారు. అలాగే ఆసుపత్రి పెండింగ్ బిల్లులు క్లియర్ చేయిస్తామని చెప్పే వారిని కూడా నమ్మవద్దని, ఏ బిల్లులు జిల్లా స్థాయిలో మంజూరు కావనే విషయాన్ని గమనించాలని డాక్టర్ కె. శ్రీధర్ పేర్కొన్నారు. ఎవరికీ డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ప్రజలను కోరారు. జిల్లా ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించడానికి వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని డాక్టర్ కె. శ్రీధర్ హామీ ఇచ్చారు.

## నల్ల మనోహర్ రెడ్డిని శాలువాతో సత్కరించిన కందునూరి కుమార్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన నల్ల మనోహర్ రెడ్డి ని బీజేపి నాయకుడు కందునూరి కుమార్ శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కందునూరి కుమార్ మాట్లాడుతూ, పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసినందుకే నల్ల మనోహర్ రెడ్డి కి ఈ పదవి లభించిందని తెలిపారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి ఆయన మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్యను ఘనంగా సన్మానించిన కీర్తి రాజయ్య

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్యను తెలంగాణ రాష్ట్ర మేరు సంఘం నాయకులు కీర్తి రాజయ్య శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, మొక్క అందజేసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. నూగిల్ల మల్లయ్య కింది స్థాయి నుండి ఎదిగి చైర్మన్ పదవి చేపట్టడం తమ అందరికీ ఎంతో సంతోషాన్నిస్తోందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే విజ్జన్న ఎంతో నమ్మకంతో మల్లయ్యకు చైర్మన్ బాధ్యతలు అప్పగించారని, ఆయన సారథ్యంలో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. అదేవిధంగా నిరుపేద కుటుంబం నుండి వచ్చిన 31వ వార్డు కౌన్సిలర్ మంథని నర్సింగ్‌ను కూడా మేరు సంఘం పక్షాన ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం ప్రతినిధులు కీర్తి శ్రీనివాస్, కీర్తి రాజేష్, కీర్తి అనిల్, మంథని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి బార్ అసోసియేషన్ నూతన సభ్యులను సన్మానించిన టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్ డాక్టర్ చిరుమిల్ల రాకేష్ కుమార్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి బార్ అసోసియేషన్ నూతన సభ్యులను టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్ డాక్టర్ చిరుమిల్ల రాకేష్ కుమార్ శుక్రవారం పెద్దపల్లిలో సన్మానించారు. పెద్దపల్లి అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది మేకల మల్లేశం, ప్రధాన కార్యదర్శి రచూరి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు లకిడి శ్రావణ్, కోశాధికారి బొంకూరి సంతోష్ (బాబ్జి), లైబ్రరీ సెక్రెటరీ పుట్ట రవి, స్పోర్ట్స్ మరియు కల్చరల్ సెక్రెటరీ తాని నరేష్‌లను డాక్టర్ చిరుమిల్ల రాకేష్ కుమార్ శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిరుమిల్ల రాకేష్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఏజీపీ ఉప్పు రాజన్న, అడ్వకేట్ రమేష్, హనుమంతుని పేట్ సర్పంచ్ మాడగొని శ్రీనివాస్, ఉప సర్పంచ్ మేకల కుమార్ యాదవ్, ఉప్పు శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమరయ్య 99వ జయంతి వేడుకలు

**జూలపల్లి, ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో శుక్రవారం దొడ్డి కొమురయ్య 99వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కురుమ సంఘ యువకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, దొరల అరాచకాలను ఎదిరించి ప్రాణత్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కచ్చు రమేష్, నిట్టు రమేష్, ఒరుగల స్వామి, కచ్చు శ్రీనివాస్, నిట్టు రాజు, బీర్ల బిరస్వామి, బైర కుమార్, జంగం రాజు, కురుమ యువత పాల్గొన్నారు.



## రైతుకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### మరిమడ్ల గ్రామంలో నూతన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణనికి భూమి పూజ

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో నూతన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు

## కొండపల్కలో ఘనంగా గుడ్ ఫ్రైడే..

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని కొండపలకల గ్రామంలోని చర్చిలో క్రైస్తవులు, భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా పాస్టర్ భాగ్య జయరాజ్ ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఏసుక్రీస్తు సిలువ చేయబడిన రోజును గుడ్ ఫ్రైడే గా క్రైస్తవులు జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దావీద్ జోన శ్రీనివాస్ మోషే డానియల్, రాములు, క్రైస్తవులు పాల్గొన్నారు.

# నారాయణపూర్ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త :

గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ క్రింద ముంపునకు గురవుతున్న నిర్వాసితులను అన్ని రకాలుగా ఆదుకొని న్యాయం చేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు. నారాయణపూర్ రిజర్వాయర్ క్రింద ఇండ్లు కోల్పోయి, పరిహారం మంజూరైన లబ్ధిదారులు శుక్రవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే



ను శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నారాయణపూర్ గ్రామస్తులను దశలవారీగా ఆదుకోవడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి గ్రామస్తులు ఆందోళనకు గురి కావద్దని సూచించారు. 15 రోజుల్లో నారాయణపూర్ గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడుతామని తెలిపారు. రిజర్వాయర్ క్రింద ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రామడుగు మల్లేశం,బాబు మల్లేశం,బుర్ర కిరణ్, గడ్డం కార్తిక్,రాగుల మల్లయ్య,నరాల శ్రీనివాస్,లోకిని తిరుపతి ,బాబు నవిన్ తదితరులు పాల్గొన్నారు.




## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న

గంగాధర,ప్రభాత వార్త :



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న గంగాధర గ్రామ సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి ౣ రాజన్న మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలోని పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహానికి తన వంతుగా ..10,116 ఆర్థిక సాయం అందజేస్తానని గతంలో ప్రకటించినందుఈ క్రమంలో, శుక్రవారం గంగాధర గ్రామానికి చెందిన ప్యాట రామచందర్ అంజలి కుమార్తె ప్యాట ప్రవళిక వివాహ వేడుకకు సర్పంచ్ హాజరై నూతన వదువును ఆశీర్వదించి వధువు కుటుంబానికి ..10,116 నగదును పెళ్లి కానుకగా అందజేశారు.ఇక్కడ వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోనరావుపేటలో 108 అంబులెన్స్‌పై ఆకస్మిక తనిఖీ

### సిబ్బందికి అప్రమత్తంగా ఉండాలని సూచనలు

ప్రభాతవార్త కోనరావుపేట



కోనరావుపేట మండల కేంద్రంలో 108 అంబులెన్స్ సేవలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించబడింది.రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమ నాగేందర్ ఆదేశాల మేరకు అరుణ్ కుమార్ ఈ తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా అంబులెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్, పైలట్ నవీన్‌లను మెడికల్ ఇండెంట్, అవసరమైన పరికరాలు (ఎక్విప్‌మెంట్స్), రికార్డుల నిర్వహణపై ప్రశ్నించారు.సేవల నాణ్యతను పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు.ప్రస్తుతం వేసవి కాలంప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈ నెల నుంచి ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని, అత్యవసర పరిస్థితుల్లో 'గోల్డెన్ అవర్స్'ను సద్వినియోగం చేసుకుని క్షతగాత్రులను వేగంగా ఆసుపత్రికి తరలించాలని సూచించారు.అంబులెన్స్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు సమయానికి సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

నిర్వహించబడింది.రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమ నాగేందర్ ఆదేశాల మేరకు ఈ మ్ యి అరుణ్ కుమార్ ఈ తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా అంబులెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఈ మ్ టి ప్రవీణ్, పైలట్ నవీన్‌లను మెడికల్ ఇండెంట్, అవసరమైన పరికరాలు (ఎక్విప్‌మెంట్స్), రికార్డుల నిర్వహణపై ప్రశ్నించారు.సేవల నాణ్యతను పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు.ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈ నెల నుంచి ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని, అత్యవసర పరిస్థితుల్లో 'గోల్డెన్ అవర్స్'ను సద్వినియోగం చేసుకుని క్షతగాత్రులను వేగంగా ఆసుపత్రికి తరలించాలని సూచించారు.అంబులెన్స్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు సమయానికి సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ఎన్గల్ గ్రామంపై ప్రత్యేక అభిమానం గతంలోనే ఎంతో అభివృద్ధి చేశా

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామం పై తనకు ప్రత్యేక అభిమానం ఉందని గతంలో తాను వేములవాడ రాజన్న ఆలయ చైర్మన్ గా, చందుర్తి ఎంపీపీ జడ్పిటిసి గా ఉన్నప్పుడు ఎంతగానో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామంలో పాఠశాల భవనాల నిర్మాణం, గ్రామపంచాయతీ భవన నిర్మాణం, గ్రామంలో ఎండోమెంట్ నిధులతో శివాలయ నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణాలు, గ్రామంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, చెరువు కట్ట నిర్మాణం చేపట్టానని గుర్తు చేశారు, శుక్రవారం గ్రామంలో మూడు కోట్ల రూపాయలతో నిర్మాణం కానున్న సబ్ స్టేషన్ కు భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఒకరిద్దరూ సోషల్ మీడియాలో అభివృద్ధి జరగడం లేదంటూ ప్రచారం చేయడం శోచనీయమన్నారు, అలాంటి వాటిని పట్టించుకోకుండా ముందుకెళ్తామన్నారు, ఎన్గల్ గ్రామ అభివృద్ధిపై ఎప్పటికీ తన చూపు ఉంటుందన్నారు, ఎన్గల్ మర్రిగడ్డ రోడ్డు మరమ్మత్తులు త్వరలోనే ప్రారంభమవుతాయని గుర్తు చేశారు, ఇంకా మిగిలిపోయిన అనుసంధాన రహదారులను విడతలవారీగా పూర్తి చేస్తామన్నారు, తాను ఎమ్మెల్యే కాకముందే ఈ గ్రామానికి అభివృద్ధి చేశానని గ్రామ ప్రజల సమక్షంలో చెప్పడంతో చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు.

## దొడ్డి కొమురయ్య పోరాటం మరువలేనిది

ప్రభాత వార్త కోనరావుపేట

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరులూదిన మహనీయుడు దొడ్డి కొమురయ్యఅనిప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేటలో బీరప్ప కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని శుక్రవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయుధ పోరాట కాలంలో ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని. నేటి తరానికి ఆయన. పోరాట పటిమ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై అణచివేతకు వ్యతిరేకంగా గళమెత్తిన తొలి వీరుడి విగ్రహాన్ని కోనరావుపేటలోప్రతిష్టించడంఅభినందనీయమని అన్నారు.ట్యాంక్బండ్పై అమరుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి.హైద్రాబాద్ లోని ట్యాంక్బండ్ పై తెలంగాణ ఉద్యమ కారులు. అమరుల విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కరీంనగర్ జెడ్పీ మాజీ చైర్పర్సన్ తుల ఉమ అన్నారు. కోనరావుపేటలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ దొడ్డి కొమురయ్యతో పాటు తొలితరం ఉద్యమకారుల చరిత్రలను పాఠ్యాంశాలలో చేర్చాలన్నారు. వారి సేవలు. గొప్పతనం గురించి ఈ తరం వారికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచులు బోయిని దేవరాజు, సింగం శ్రీహరి, పసుల పోశయ్య, కుంటెల్లి నాగరాజు, కాంగ్రెస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ఫిరోజ్పాషా. మల్యాల దేవయ్య. ఏఎంసీ వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, డైరెక్టర్లు నాగరాజు, అజీమ్. వెంకన్న, మాజీ జెడ్పీటీసీలు బండ నర్సయ్య, గొట్టె రుక్మిణి, బీరప్ప..

# అసైన్డ్ భూముల వివాదం.. సర్పంచ్ కుటుంబంపై దాడి

### ప్రభుత్వ భూముల కొలతలకు అభ్యంతరం..

### కర్రలు, ఇనుప సలకలతో దాడి..

### కేసు నమోదు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని అప్పారావుపేట గ్రామంలో ప్రభుత్వ అసైన్డ్ భూముల వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామానికి చెందిన ఫిర్యాదు దారుడు బండ నరసింహారెడ్డి (35) కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, గ్రామ రెవెన్యూ పరిధిలోని విబీ 563 సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములను కొందరు వ్యక్తులు అక్రమంగా వినియోగిస్తున్నారని గ్రామ ప్రజలు, సర్పంచ్ బండ వినీలకు సమాచారం అందించారు. దీంతో గ్రామ ప్రజల సమక్షంలో ప్రభుత్వ సర్వేయర్ ద్వారా ఆ భూములను కొలిపించి హద్దులు నిర్ణయించారు. అయితే ఈ చర్యకు అభ్యంతరం వ్యక్తం చేసిన పూడూరు గ్రామానికి చెందిన బండ ఎల్లారెడ్డి, గౌరవపూర్‌కు చెందిన బండా రవీందర్ రెడ్డి ఇద్దరూ కలిసి ఈ నెల 2వ తేదీన సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో సర్పంచ్ భర్త బండ నరసింహారెడ్డిపై దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అభ్యంతరకర పదజాలంతో దూషిస్తూ, కర్రలు మరియు ఇనుప సలకలతో దాడి చేయడంతో ఆయనకు గాయాలైనట్లు తెలిపారు. అంతేకాకుండా, భవిష్యత్తులో చంపేస్తామని బెదిరింపులకు దిగినట్లు కూడా ఆరోపించారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న కొడిమ్యాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు నిఘా ఏర్పాటు చేసినట్లు సమాచారం.



# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తాం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
### విద్యుత్ సబ్ స్టేషన్‌ల నిర్మాణానికి భూమి పూజ

**చందుర్తి ప్రభాతవార్త:**



రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, శుక్రవారం చందుర్తి మండలం ఎన్గల్, లిన్గపేట గ్రామాల్లో నూతన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజుగా చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో విద్యుత్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు, రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో లో వోల్టేజ్ సమస్యలను పూర్తిగా నివారించి, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో నూతన సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. రైతులు సాగునీటి కోసం విద్యుత్‌పై ఆధారపడుతున్న నేపథ్యంలో, పంటల సమయంలో ఎలాంటి అంతరాయాలు లేకుండా విద్యుత్ అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాలకు దూరంగా ఉన్న ఇండ్లకు కూడా సౌకర్యవంతంగా విద్యుత్ మీటర్లను అందించే విధానాన్ని అమలు చేస్తున్నామని, పంచాయతీ కార్యదర్శి అనుమతితో మీటర్ మంజూరు చేసే ప్రక్రియను సరళీకృతం చేసినట్లు చెప్పారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో 10 నూతన సబ్ స్టేషన్లు, రాజన్న ఆలయనికి ప్రత్యేక సబ్ స్టేషన్ మంజూరు చేసినట్లు వెల్లడించారు. అదనంగా రుద్రంగి వద్ద 132కేవీ, కథలపూర్ లో 220 కేవీ హై కెపాసిటీ సబ్ స్టేషన్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మొత్తంగా నియోజకవర్గంలో 14 సబ్ స్టేషన్ల అభివృద్ధికి ఆమోదం లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అసని పర్తి శోభారాణి సుధాకర్ ఉప సర్పంచ్ జలంధర్ మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంంటి రామస్వామి నాయకులు గసికంటి ప్రభాకర్, లింగంపల్లి సత్తయ్య, ఎనగంటి శంకర్, ఎదురుగట్ల అజయ్, ముస్కు ముకుంద రెడ్డి, లాండే తిరుపతి, సత్యం, పసుల ప్రణయ్ గోట్టే ప్రభాకర్ కరీంనగర్ విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ రవీందర్ వేములవాడ డి ఈ వెంకటరమణ, చంద్రమోళి, రాజం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మురుగు నీటి మళ్లింపునకు యుద్ధ ప్రాతిపదికన పైపులైన్ పనులు

### -మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త:**



వేములవాడ గుడి చెరువులోకి పట్టణంలోని మురికి నీరు చేరకుండా గుడి చెరువు నుండి మూల వాగు వరకు చేపట్టిన అండర్ గ్రౌండ్ పైపులైన్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పవిత్రమైన గుడి చెరువు కలుషితం కాకుండా చూడటమే తమ ప్రథమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. ఇందుకోసం ఎమ్మెల్యే చొరవతో మున్సిపల్ నిధులతో డ్రైనేజీ మళ్లింపు పనులు చేపట్టామన్నారు. పనులు పూర్తయిన తర్వాత గుడి చెరువు పర్యాటక కేంద్రంగా మారుతుందని, పట్టణ సుందరీకరణలో ఇది కీలకమని వార్డుల వారీగా సమస్యల పరిష్కారంతో పాటు పట్టణ ప్రాముఖ్యత ఉన్న ప్రాంతాలను ఆధునికరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, 17వ వార్డు కౌన్సిలర్ ముత్యం, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భీమేశ్వర ఆలయంలో చలి వేంద్రం ప్రారంభం

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులకు చల్లని తాగునీరు అందించే ఏర్పాట్లు చేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన జల ప్రసాద కేంద్రం ప్లాంట్‌ను కూలర్లకు, నల్లాల ద్వారా తాగునీరు అందిస్తూ భక్తులకు సౌకర్యం కల్పిస్తున్నారు. అలాగే సేవా వాలంటీర్ల సహకారంతో అవసరమైన ప్రాంతాల్లో కూల్ బబుల్స్ ఏర్పాటు చేసి భక్తులకు సులభంగా నీరు అందే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నట రాజస్వామి విగ్రహం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఆలయ ఈవో రమాదేవి ప్రారంభించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఆలయ పరిసరాల్లోని ఇతర ప్రాంతాల్లో కూడా అవసరాన్ని బట్టి మరిన్ని చలి వేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఈవో తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు, అలాగే విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తాగునీరు అందుబాటులో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, సేవా వాలంటీర్లు పాల్గొన్నారు.

## బోర్ మోటార్‌కు భూమిపూజ చేసిన ప్రజా ప్రతినిధులు

**రుద్రంగి ప్రభాత వార్త :**



రుద్రంగి గ్రామ 12వ వార్డు మెంబర్ గంధం ఆకాంక్ష మనోజ్ ఆధ్వర్యంలో 12వ వార్డులో బోర్ మోటార్ కు భూమిపూజ చేశారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ గండి నారాయణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్ పాల్గొని కొబ్బరికాయ కొట్టి బోర్ మోటార్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్ మనోజ్ మాట్లాడుతూ.. తమ వార్డులోని ప్రజలు నీటి సమస్య ఉందని తెలపడంతో వెంటనే సర్పంచ్ కు ఎమ్మెల్యే కు తెలిపనని వెంటనే బోర్ మోటార్ కు నిధులు మంజూరు చేసారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు సర్పంచ్ గండి నారాయణకు వార్డు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ.. 12వ వార్డులోని కాలేజ్ ఏరియాలో నీటి సమస్య ఉందని బోర్ మోటార్ అవసరమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే బోర్ మోటార్ మంజూరు ఇప్పించారని అన్నారు. గ్రామంలోని సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ నిధులు మంజూరు చేస్తు అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉండాలని కోరుతూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గుగ్గిళ్ల వెంకటేష్, ఎర్రం అరవింద్, పున్నూరి శ్రీనివాస్, శీలం మీనయ్య, నాయకులు, ఎర్రం గంగానర్సయ్య, గడ్డం శ్రీనివాస్, కేసిరెడ్డి నర్సారెడ్డి, తర్రె లింగం, కట్కూరి దాసు, ఎర్రం భూమయ్య, దయ్యాల శ్రీనివాస్, దయ్యాల రమేష్, ఇప్ప మల్లేశం, లింగంపెల్లి నర్సయ్య, చెలుకల శ్రీకాంత్, రామకృష్ణ, పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**ప్రభాతవార్త చందుర్తి**



చందుర్తి మండలం దేవుని తండా గ్రామానికి చెందిన బానోతు నందిని ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు శుక్రవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఓదార్చి ధైర్యం చెప్పారు. లక్ష్మీ నరసింహారావు వెంట సర్పంచ్ భూక్యా మోహన్ నాయకులు భూక్యా గబ్బర్ సింగ్, అజ్మీరా చంద, బానోతో పుల్సింగ్, భూక్యా తిరుపతి, లక్ష్మణ్, భాస్కర్, రాజేందర్ రెడ్డి, శంకర్, రాజు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మరాటి మల్లిక్, సీనియర్ నాయకులు జలగం కిషన్ రావు, డప్పుల అశోక్, ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

## *బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ*

**రుద్రంగి ప్రభాత వార్త :**



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం తండ్రి ఆకుల చిన్న గంగారం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, ఉప్పులుటి గణేష్, లావుడ్య మోహన్, దయ్యాల పెద్దులు, సింగారపు గంగరాజు, కొడిగంటి శ్యామ్, చెప్యాల గణేష్, మణిదీప్, చందుర్తి మండల సీనియర్ నాయకులు జలగం కిషన్ రావు, డప్పుల అశోక్, రమేష్ రావు, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డు సందర్శన

**రుద్రంగి ప్రభాత వార్త:**



రుద్రంగి, చందుర్తి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం నూతన వ్యవసాయ మార్కెట్‌ల సందర్శన కార్యక్రమలో భాగంగా రుద్రంగి మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు అందరూ కలిసి వివిధ ప్రాంతాలలో ఉన్నటువంటి మార్కెట్ యార్డులను సందర్శించారు. సందర్శించిన వారిలో వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్ లు బాణాల లావణ్య రవీందర్ రెడ్డి, ఇందూరి మధు, ఈసరి శ్రీనివాస్, గోపిడి రవీందర్ రెడ్డి, అల్లూరి సంతోష్ రెడ్డి, నాగుల శంకరయ్య, ఏనుగుల లచ్చిరెడ్డి, ఎండి ఖర్నీ తదితరులు ఉన్నారు.

## అమ్మవార్ల వస్త్రాలపై ఆలయ ఈవో పరిశీలన

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం, ఇతర అనుబంధ ఆలయాలలో భక్తులు స్వామి-అమ్మవార్లకు కానుకగా సమర్పించే వస్త్రాల టెండర్ కాలపరిమితి ముగియడంతో ఆలయ అధికారులు వాటిని ఆలయం నుంచి సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా సేకరించిన వస్త్రాల రశీదులతో సక్రమంగా నమోదు చేసి భద్రంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆలయ ఈవో రమాదేవి శుక్రవారం స్వయంగా పరిశీలించారు. ఆలయ ఆస్తులు, భక్తుల కానుకలు సముచితంగా భద్రపరచాలని అధికారులకు సూచించారు.



# ప్రేమ.. సహనం.. శాంతికి నిర్వచనం క్రీస్తు

మంథని ప్రభాతవార్త:



ప్రేమ సహనం శాంతికి నిర్వచనం క్రీస్తు ప్రభువు అని, ఆయన చూపించిన మార్గంలో అందరు నడుస్తూ ప్రపంచం శాంతిమయం కావాలని, క్రీస్తు బోధ నలు ప్రపంచశాంతికి దిక్సూచి అని, యేసు అనుగ్రహం అందరిపై ఉండాలని పాస్టర్ దూడ మహేష్ పేర్కొన్నారు. క్రైస్తవుల పర్వదినం గుడ్ ఫ్రైడే పండుగ సందర్భంగా శుక్రవారం మంథని మున్సిపల్ పరిధి శ్రీపాదకాలనీ సీయోను చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకల్లో ఆయన మాట్లాడుతూ మానవాళి పాప పరిహార్థం క్రీస్తు సిలువ మరణం పొందాడని, ప్రేమ, సహనం, శాంతికి నిర్వచనం యేసు క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దిక్సూచి అని, మానవవాళికి ప్రేమ, శాంతిమార్గం చూపిన మహనీయుడు యేసుక్రీస్తు అని అన్నారు. అతడి అనుగ్రహం అందరిపైనా ఉండాలని తెలిపారు. జీసస్ బోధనలతో ప్రపంచ శాంతి మయం కావాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. యేసుక్రీస్తు ప్రభువు సత్యాన్ని ఏనాడు విడనాడలేదని, తను నమ్మిన సిద్ధాంతం కోసం, తన భక్తుల కోసం ప్రాణాలు అర్పించిన గొప్పమహ నీయుడని ఆయనను కొనియాడారు. క్రీస్తు బోధనలు అందరూ అవగతం చేసుకొని, సన్మార్గంలో ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. యేసు దైవత్వము సంబంధించిన విద్యను క్రిస్టొలోజి అని పిలు స్తారని, చరిత్రకారులు మానవ చరిత్రను యేసు క్రీస్తు జీవించిన కాలాన్ని కొలమానంగా తీసుకుంటారు. క్రీస్తు జన్మించకముందు కాలాన్ని క్రీస్తుపూర్వం అని, క్రీస్తు జన్మించిన తర్వాత కాలాన్ని క్రీస్తుశకం అని పేర్కొంటారని వివరించారు. క్రీస్తు ప్రభువు సూచించిన మార్గంలో నడుస్తూ ప్రతి ఒక్కరి హృదయాల్లో ప్రేమ నిండాలని తెలిపారు. ప్రేమ, కరుణ, క్షమాగు ణాలను ఏసు తన జీవిత సందేశంగా మానవాళికి అందించారు.. ప్రతి మనిషి పరోపకారం అలవరుచుకోకపోతే జీవితానికి అర్థం ఉండదన్నారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను ద్యానించారు. అనంతరం శ్రీపాద కాలనీ చర్చి నుండి అంబేద్కర్ చౌక్ వరకు సిలువ ధ్యాన సువార్త ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు మంథని మార్క్, అజ్మీరా దయారాజు, కలువల సామ్యూల్, చిప్పకుర్తి సుధాకర్, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, దాసరి సదానందం, రామగిరి కుమార్, ఈర్ల సదా నందంతో పాటు స్త్రీల కమిటీ నాయకులు హేమలత, పద్మజ ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతం నుంచి స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు స్వర్గీయ దుదిళ్ళ శ్రీపాదరావు

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### -ముత్తారంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ముత్తారం, ప్రభాతవార్త:



మారుమూల ప్రాంతం నుంచి స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుదిళ్ళ శ్రీపాదరావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 27వ వర్ధంతి సందర్భంగా ముత్తారం మండలంలోని పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం, కంటి శస్త్రచికిత్స కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుదిళ్ళ శ్రీపాదరావు అని పేర్కొన్నారు. న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి, సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని తెలిపారు. నమ్ముకున్న సిద్ధాంతాలకు



కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాదరావు అని కొనియాడారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యాంశాల నుంచి వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన పాఠాలను నేర్చుకోవచ్చని అన్నారు. సమాజ సేవలో దుదిళ్ళ శ్రీపాదరావు పాత్ర చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శ్రీపాదరావు చూపిన మార్గంలోనే వారి కుటుంబ సభ్యులు అనేక సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమని, పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప కార్యక్రమమని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కంటి పరీక్ష చేయించుకున్నారు. ఈ శిబిరంలో వైద్యులు ఆధునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి బూక్య రాంరెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, గోదావరిఖని ఎసిపి మడత రమేష్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, బ్లాక్ కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రగతి ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**రామగిరి ప్రభాతవార్త:** ప్రగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సెంటనరీకాలనీ కమ్యూనిటీ హాలులో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూ ప్రిన్సిపల్ డా, బి. విష్ణువర్ధన్ మండల విద్యాధికారి కొమురయ్య , టీబీజీకేస్ జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డి , నాగరాజ కుమారి మరియు పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి హాజరై పిపి2 మరియు 5 వ తరగతి పూర్తి చేసినవిద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమెంటో లను అందజేశారు. విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి జేఎన్టీయూ ప్రిన్సిపల్ డా,, బి. విష్ణువర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో సాగుతూ మంచి పేరు తీసుకురావాలి విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లతో క్రమశిక్షణతో ముందుకు సాగి మంచి పేరు సాధిస్తే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలు సాధించిన వారు అవుతారని వారు తెలిపారు అదేవిధంగా అంగులీయ అబాకస్ జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థుల అద్భుత ప్రతిగోల్డ్, సిల్వర్ మెడల్స్ కైవసం చేసుకున్న ప్రగతి విద్యార్థిని, విద్యార్థులకు టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డి గోల్డ్ , సిల్వర్ మెడల్స్ మరియు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అబాకస్ శిక్షణ వల్ల పిల్లల్లో జ్ఞాపకశక్తి, తార్కిక ఆలోచన పెరుగుతాయని, ఈ విద్యార్థుల ప్రతిభ




చూస్తుంటే భవిష్యత్తులో గొప్ప గణిత శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని కొనియాడారు. వీరితో పాటుగా పాఠశాల కరస్పాండెంట్ అబ్బుకేశవరెడ్డి మాట్లాడుతూనేటి పోటీ ప్రపంచంలో గణితంపై పట్టు సాధించేందుకు అంగులీయ అబాకస్ ఒక సంజీవనిలా పని చేస్తుంది మా పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో మెడల్స్ సాధించడం గర్వకారణం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ కొప్పుల గోవర్ధన్ రావు పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# మంథని వార్త

## కృష్ణవేణి హై స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త:




మంథని పట్టణంలోని కృష్ణవేణి హై స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ అరిసె శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు తమ ప్రాథమిక విద్యను పూర్తి చేసి ఉన్నత విద్య దిశగా అడుగులు వేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య అనేది వ్యక్తిత్వ వికాసానికి పునాది అని, ప్రాథమిక దశలోనే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, లక్ష్యసాధన వంటి విలువలను పెంపొందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రాడ్యుయేషన్ డే వంటి వేడుకలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు భవిష్యత్ లక్ష్యాల వైపు దృష్టి సారించేందుకు ప్రేరణనిస్తాయని తెలిపారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జాఫర్ హుస్సేన్, సుదర్శన్ రెడ్డి, నరేష్ లు , ఉపాద్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఓడేడు సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని కళాధర్ కాలనీ (ఎస్టీ కాలనీ)లో నెలకొన్న దీర్ఘకాలిక త్రాగునీటి సమస్యను పరిష్కరించి సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. శుక్రవారం కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటారును ప్రారంభించిన సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాలనీ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడం సంతోషంగా ఉందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసుల కష్టాలను గుర్తించి, యుద్ధప్రతిపాదికన బోర్ వేయించి మోటారు అమర్చినట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం నీటి సమస్యను తీర్చడంతో కళాధర్ కాలనీ ప్రజలు సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, వార్డు మెంబర్లు కొలిపాక లక్షి ్మ చంద్రయ్య, పూదరి స్వప్న మహేందర్, కాలనీవాసులు పోలం చిరంజీవి, కూన రాజేందర్, దేవేందర్, సుమన్, స్వామిరాజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి రీడింగ్ ఛాంపియన్ షిప్‌లో పన్నూరు విద్యార్థిని దీక్షకు ద్వితీయ స్థానం

### -కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం

రామగిరి ప్రభాతవార్త:



పెద్దపెల్లి జిల్లా స్థాయిలో నిర్వహించిన రీడింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో రామగిరి మండలం పన్నూరు ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థిని దీక్ష తెలుగు విభాగంలో ప్రతిభ చాటి ద్వితీయ స్థానం సాధించి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా బహుమతి తీసుకోవడం జరిగిందని ఎంఈఓ కొమురయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో జిల్లాలోని వివిధ మండలాల నుండి విద్యార్థులు పాల్గొన్నాగా విజేతలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. రామగిరి మండలం తరఫున ద్వితీయ స్థానం సాధించిన దీక్షకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి అందుకోవడం విశేషంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు కవిత పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందించడం కోసమే వారసంత



తాసిల్దార్ సుమన్

**రామగిరి ప్రభాతవార్త:** ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందించడం కోసమే గ్రామంలో వారసంత ఏర్పాటు చేయడం జరిగిందని తాసిల్దార్ పర్నాంది సుమన్, గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో సర్పంచ్ రేండ్ల శారద ఆధ్వర్యంలో శుక్రవారం నూతన వారసంత ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా తాసిల్దార్ సుమన్ హాజరై ప్రారంభించారు. గ్రామంలోని ప్రజలకు రైతులు పండించిన కూరగాయలను నేరుగా గ్రామ సంతలో విక్రయించుకొని ఉపాధి పొందవచ్చని అలాగే ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా రైతులు పండించిన నాణ్యమైన కూరగాయలను తక్కువ ధరకే కొనుగోలు చేసుకునే విధంగా ఈ వారసంత ఏర్పడి చేయడం జరిగిందని ప్రతి శుక్రవారం ఈ వారసంత ఉదయం 10 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని కావున గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామస్తులు ఈ వారసంతాను సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీధర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులు నిరక్ష్యం

25 లక్షల రూపాయలు వృధా

జెపి జిల్లా నాయకుడు శ్రీనివాస్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం సెంటనరీ కాలనీ లో కార్మికుల కోసం మటన్, చికెన్, చాపలు షాపులను ఒకే కాడ ఏర్పాటు చేస్తామని సింగరేణి యజమాని కార్మికుల సంక్షేమం కోసం 25 లక్షల తోటి గత ఆరు సంవత్సరాల క్రింద నిర్మాణం చేపట్టారు ఇప్పటివరకు కూడా దానిని ప్రారంభించకపోవడం శోచనీయమని బిజెపి జిల్లా నాయకుడు మోల్మూరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రామగిరి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎంతో కష్టపడి కంపెనీ లాభాలకు చేస్తే అధికారులు మాత్రం ఇలా వృధాగా ఇష్ట రాజ్యాంగ ఖర్చు పెడుతున్నారనీ వృధాగా ఉన్న మటన్ చికెన్ సెంటర్ ను చూసి సింగరేణి అధికారులపై కార్మిక కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారనీ ఇక్కడ అసాంఘిక కార్యకారపాలకు అడ్డాగా మారిందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రగతి ప్రణాళికలో 99 రోజుల్లో కార్యక్రమంలో దీనిని కూడా పరిగణలోకి తీసుకొని అందుబాటులోకి తీసుకువచ్చి వెంటనే ప్రారంభించాలని లేని యెడల బిజెపి ఆధ్వర్యంలో జి ఎం కార్యాలయం ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు.

## ఇశ్రాజ్పల్లిలో ప్రారంభమైన ఎల్లమ్మ పట్నాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలం లోని ఇశ్రాజ్‌పల్లిలో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ పట్నాలు శుక్రవారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. శుక్రవారం గౌడ్ సంఘం సభ్యులు అమ్మవారికి గంగా స్నానం చేయించి పూజలు నిర్వహించారు. శనివారం జోగు ఎత్తుట, ఆదివారం పోచమ్మ బోనాలు, సోమవారం పుట్టాదని, లంద బోనాలు కార్యక్రమాలు జరగనున్నాయి. మంగళవారం రేణుక ఎల్లమ్మ – జమదగ్ని మునిరాజు కల్యాణంతో పాటు పట్నం కార్యక్రమాలతో ఉత్సవాలు ముగియనున్నట్లు గౌడ్ సంఘం అధ్యక్షులు వడ్లకొండ సత్య గౌడ్, ఉపాధ్యక్షులు కొండ వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంతోపాటు, వివిధ గ్రామాల్లో నీ చర్చిలలో శుక్రవారం ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. చర్చిలలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు జరిపి, ఏసుక్రీస్తు సిలువ త్యాగాన్ని గూర్చి వివరించారు. ఏసుక్రీస్తు సిలువపై మాట్లాడిన ఏడు మాటలను క్లుప్తంగా వివరించారు. క్రీస్తు మరణం నుండి పునరుత్థానం వరకు జరిగిన ఘట్టాలు మానవ చరిత్రలో మలుపు తిప్పాయని , ఆయన జీవితము మంచి మార్గం చూపిందన్నారు. ఆయన జీవితం లోకానికి నీతిని చాటిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాస్టర్ ప్రకాష్, దానియేలు, దేవ దత్తము, జోసఫ్ శ్రీనివాస్, మహేష్, డేవిడ్, నోవాహు, జెకర్యా, బెనహర్, కీర్తన, ఇమ్మానుయేలు, దేవరాజము, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో దర్యాపూర్ మోడల్ స్కూల్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్

ముత్తారం, ప్రభాతవార్త:

సకాలంలో దర్యాపూర్ మోడల్ స్కూల్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. ముత్తారం మండలంలో జిల్లా కలెక్టర్ శుక్రవారం పర్యటించారు. మండ లంలోని దర్యాపూర్‌లోని ఆదర్శ పాఠశాలలో కోటి రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి కావాలన్నారు. పనుల పురోగతిపై సమగ్రంగా ఆరా తీసి, ఇప్పటికే ఆమోదించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదనపు పనుల కోసం మరిన్ని నిధులు అవసరమైతే వెంటనే అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని, అంచనాలు అందిన వెంటనే అవసరమైన అదనపు నిధులను మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. అనంతరం మంథని మున్సిపాలిటీ పరిధిలోని అయ్యగారి చెరువు రీ మోడలింగ్ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ధర్మపురి వార్త

## దొడ్డి కొమురయ్య ఆశయసాధనకు కృషి చేస్తాం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమ వీరుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు తామంత కృషి చేస్తామని అన్నారు. దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలను గొల్లపల్లి మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రతీకగా నిలిచారని తెలిపారు. ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. అనంతరం పాల్గొన్న వారు ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్తయ్య, మాజీ సర్పంచ్ కచ్చు కొమురయ్య, వార్డు సభ్యులు ఆవుల రాజశేఖర్, నాయకులు చౌటపల్లి తిరుపతి, కట్ట మహేష్, సంగెం కళ్యాణ్, ఆవుల చందు, గడ్డం గంగాధర్, కలకోట సత్యం, శాతల్ల లక్ష్మణ్, కాల్వ మధు, జంగిల్ సత్యం, గంగాధర మధు, ముదాం సురేష్, ఆవుల స్వామి , కడమండ వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న హనుమాన్ చాలీసా సప్తాహ మహోత్సవం

భక్తిశ్రద్ధలతో పాల్గొంటున్న మహిళలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆవరణలో గల శేషప్ప కళావేదికపై హనుమాన్ చాలీసా సప్తాహ మహోత్సవ కార్యక్రమం గత ఐదు రోజుల నుండి కొనసాగుతుంది. ధర్మపురికి చెందిన సంగనభట్ల నరేందర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమానికి మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. గత నాలుగేళ్లుగా ప్రతి ఏటా హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నరేందర్ శర్మ పేర్కొన్నారు. ఈనెల 5న ఇట్టి కార్యక్రమం ముగుస్తుందని, చివరి రోజున బ్రాహ్మణ సంఘ భవనంలో పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## కస్తూర్బాలో ఇంటర్ దరఖాస్తుల ఆహ్వానం

ఐనవోలు, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాల యంలో 202627 సంవత్సరానికి సంబంధించి ఇంటర్ ప్రథమ సంవత్సరం లోని బైపిసి గ్రూపులో 40 సీట్లను భర్తీ చేయుటకు విద్యా ర్థుల నుంచి దరఖాస్తులను ఆ హ్వానిస్తున్నట్లు ఆ విద్యాలయ ప్రత్యేక అధికారి కోటగిరి సునీ త శుక్రవారం ఒక ప్రకటన ద్వా రా తెలిపారు. ఇటీవల పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యా ర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చే సుకోవడానికి అర్హులని తెలి పారు. దరఖాస్తులు అధికారిక వెబ్సైట్లో ఈనెల 15న నుండి స్వీకరించబడతాయని ప్రవేశ పరీక్ష మే 3న జరగనున్నట్లు పేర్కొన్నారు.

# సమాజ శ్రేయస్సులో.. నిస్వార్థ సేవకుడు విలేకరి..

- ఈ ఆనంతలోకంలో అందరు నావారే..
- అంత్యక్రియలకు అగ్గిపెట్టే కరువాయే..
- ఇది విలేకరి జీవితం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



ప్రజాస్వామ్యంలో ఎప్పుడు నాలుగు స్థంబాలు సమాంతరంగా సాగిపోతూంటాయి. అందులో నాలుగో స్థంభంగా పిలువబడే జర్నలిస్టు సమాజ శ్రేయస్సులో నిరంతరం నిస్వార్థ సేవకుడే. నిత్యం సమాజంలోని బుగ్మతలను వెలికితీస్తూ పాలకులకు, ప్రభుత్వ యంత్రాంగానికి.. ప్రజలకు మధ్యన వారధిగా, సారధిగా ఈ



ఆనంత లోకంలో అందరు నావారే.. అనే భారతదేశమంత విశాల హృదయంతో తన కుటుంబాన్ని మర్చిపోయి తన భవిష్యత్తును విస్మరించి, సమాజం కోసం ఆశయాల సాధనలో నిత్యం నిస్వార్థకుడిగా పనిచేస్తూ ఏపూటకు ఆ పూట గడిస్తే.. సంతోషించే కలం యోదుడు.. విలేకరి. ఆ విలేకరి అందరాన్నంత ఆనంతలోకాలకు వెళ్లిపోయిన క్షణం నావారు అనుకున్న ఈ ఆనంతలోకంలో అంత్యక్రియలకు చిల్లిగవ్వలేకుండా.. చితికి నిప్పటించడానికి అగ్గిపెట్టే కోసం వెతికే ఈ ప్రజాస్వామ్యంలో పాత్రికేయుని పాత్ర సుడిగాలిలో దీపం.. ఈ దీపానికి చమురు పోసేది ఎవరు..? పెనుగాలికి ఆరిపోకుండా ఆ జ్వాలకు నలుదిక్కుల రక్షణ కల్పించేందేవరు..? పాలక ప్రభుత్వాలా..? మన చుట్టు ఉన్న సమాజమా..? ఆరిపోయిన 25వసంతాల ఆ దీపం శుక్రవారం కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గ కేంద్రంగా వార్త దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్‌గా పనిచేస్తున్న సంబోజి శేఖర్ (49) మృతి కరీంనగర్ పాత జిల్లా పరిధిలో పాత్రికేయుల కుటుంబాలను చొప్పదండి నియోజకవర్గ ప్రజలను రాజకీయ పార్టీల నేతలను శోకసముద్రంలో ముంచెత్తింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లాలో చొప్పదండి కేంద్రంగా పలు దినపత్రికలలో విలువలు కల్గిన పాత్రికేయ వృత్తిలో తనదైన శైలిలో నిత్యం సమాజం కోసం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం ఆయన రాసిన వ్రాతలు ఆయనకు మంచిపేరును తీసుకువచ్చాయి. అక్కడున్న సమాజానికి మహోన్నత వ్యక్తిత్వం కల్గిన విలేకరిగా పేరు ప్రతిష్టలు మిగిలాయి. అధ్యాత్మిక భావనలతో అందరితో కలిసి ఆలయాల నిర్మాణంలో భాగస్వామి అయి, దైవ బంధువుగా పేరు గాంచిన సంబోజి శేఖర్ తెల్లబట్టలతో ఈ సమాజానికి సుపరిచితుడు. తన కుటుంబ హితివృత్తంలోకి వెలితే ఆర్థికంగా.. మానసికంగా, శారీరకంగా చితికిన ఆ కుటుంబ జీవన విధానం శుక్రవారం ఆయన పార్థివదేహాన్ని కడసారి చూపు కోసం వెళ్లినవారందరికి ఆయన నిలువెత్తు దర్పణంగా ఈ రాష్ట్రంలో అత్యంత నిరుపేద అన్న నగ్నసత్యం ఈ సమాజానికి తెలిసింది. అంత్యక్రియలకోసం గ్రామస్తులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, చందాలు వేసుకుని అంత్యక్రియలు నిర్వహించేందుకు ఆరాటపడుతున్న ఆ సజీవ దృశ్యాలు మనసున్న హృదయాలను కన్నీరు పెట్టించాయి. 70 వసంతాలు



నిండి క్యాన్సర్ వ్యాధితో భాధపడుతున్న తల్లిదండ్రులు అంతుచిక్కని వ్యాధితో నిత్యం మందులతో జీవిస్తు బక్కచిక్కిపోయిన భార్య, మానసిక వ్యాధితో డిసబులిటీ పాఠశాలలో 9వ తరగతి విద్యనభ్యసిస్తున్న కూతురు, 12సంవత్సరాల వయస్సు వచ్చిన పోలీయో వ్యాధితో కాళ్లు, చేతులు పడిపోయిన కుమారుడు 25 సంవత్సరాల పాత్రికేయ వృత్తిలో ఆయన సంపాదించుకున్న నిధి నిక్షేపాలు ఆనంత కోట్ల సంపద. వారే అనుకుని భావించిన సంబోజు శేఖర్ నిత్యం తనకు ఉన్న శారీరక బుగ్మతలు షుగర్, బిపి మందులు వాడుతూ, నిత్యం మానసిక అంతర్మదనంతో సుడిగాలిలో దీపంలా జీవితాన్ని సాగదీస్తూ సమాజం కోసం పాత్రికేయ వృత్తిలో గురువారం రాత్రి వరకు వార్తలు పత్రిక కార్యాలయానికి చేరవేసి గుండెపోటుతో అసువులు బాసిన ఈ హృదయవిదారక సంఘటన పాత్రికేయ లోకాన్ని.. సభ్య సమాజంలోని బాధ్యతగల వ్యక్తులను శోకసముద్రంలో మెంచెత్తింది. శేఖర్ 25వసంతాల పాటు ఎవరి కోసం ఈ వృత్తి కొనసాగించారు..? ఈ వృత్తిలో తాను సంపాదించింది ఏమిటి..? ఈ వృత్తిలో ఆయనకు మిగి లింది.. మంచి పేరుప్రతిష్టలే కదా..ఇంత వరకు బాగానే ఉంది. సమకాలిన ఈ సమాజంలో ఏ వ్యక్తి స్త్రీ అయిన, పురుషుడైన ఏ కులంలోనైన.. ఏ మతంలోనైన, ఏ సంపన్న కుటుంబంలోనైన మధ్యతరగతి, పేద కుటుంబంలోనైన ఎక్కడైన జన్మించవచ్చు. ఆయిష్యు ఉన్నంత కాలం ఎక్కడైన ఎంతకాలమైన జీవించవచ్చు. ఈ లోకాన్ని విడిచి ఏ వ్యక్తి అయిన తాను తనువు చాలించేలోపు తనకున్న మానవ సంబంధాలన్ని.. ఆర్థిక సంబంధాలేనన్న నగ్న సత్యాన్ని గుర్తేరిగి సమాజంతో మసులుకుంటూ జీవిస్తూ తన అంతిమగడియల్లో ఎప్పుడు పోతామో.. ఎవరికి తెలియదు అన్న విషయం వాస్తమైనప్పటికి స్త్రీ అయిన, పురుషుడైన తన అంత్యక్రియల కోసం.. దశదినకర్మలకోసం ఎంతో కొంత తన జీవిత కాలంలో ధనాన్ని పోగు చేసుకుని గోప్యంగా భద్రపర్చుకోవాలే తప్ప.. ఏ ఆర్థికబలంలేని కుటుంబాలలో జీవినం కొనసాగిస్తున్న పేద, మధ్య తరగతి కుటుంబాలు మృత్యువాత పడితే మనవద్ద ఏమి ఆర్థిక బలం లేదన్న విషయాన్ని కడుపులో పుట్టిన బిడ్డలు, తోబుట్టిన వారు, బంధువులు, స్నేహితులు అనుకున్న వారు ఎవరు మనదగ్గరికి రారు అన్న విషయాన్ని గుర్తించిన మన అనే వారు మనదరి చేరరు.. మనకు ఆర్థికబలం, అంగబలం, స్థిర, చరాస్తులు మృతునికి ఉంటే అందరు బంధువులై వస్తారు. ఈ విషయం నేటి సమాజంలో జరుగుతున్న కలియుగ ధర్మం. యుగాలు మారినప్పుడల్ల ధర్మం మారుతుపోతుందంటారు పెద్దలు. ఈ కలియుగంలో ఇప్పుడు జరుగుతున్న ధర్మం ఇదే. పాత్రికేయుడు సంబోజి శేఖర్‌కు ఎదురైన జీవిత ఘట్టంలోని సంఘటనలు సృష్టిలో మరి ఏ కుటుంబానికి ఏ వ్యక్తికి, ఎవరికి ఎదురుకాకుడదని, మనం భగవంతున్ని కోరుకుందాం. ఈ రోజు మృతుడు శేఖర్ తల్లిదండ్రులు, ఆయన భార్య, ఇద్దరు పిల్లల జీవిత భవిష్యత్తుకు ఎవరు బాధ్యులు..? నిస్సాహా స్థితిలో ఉన్న ఆ నాలుగు ప్రాణాలను మానవీయకోణంలో పాలక ప్రభుత్వం ఆ ప్రాంత రాజకీయ పార్టీల నాయకులతో పాటు జర్నలిస్టు యూనియన్ సభ్యులు ఆ కుటుంబానికి అండగా నిలుస్తారని మనమంత ఆశిద్దాం. ఇలాంటి విలేకరుల జీవిత యాతర్ధగాధలు ఇలా పునరవావృతం కాకుండా గ్రామీణ విలేకరుల జీవితాలకు ప్రభుత్వాలు పత్రిక యాజామాన్యాలు, సమాజంలో బాధ్యత గల నాయకులు అండగా నిలుస్తారని మనమంతా ఆశిద్దాం.

# ఘనంగా గుడ్ ఫ్రైడే

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న చర్చిలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.యేసుక్రీస్తు సిలువ వేయబడిన రోజును గుడ్ ఫ్రైడే గా క్రైస్తవులు జరుపుకుంటారు.క్రీస్తు సిలువ వేయబడ్డ సందర్భంగా చెప్పిన 7 వ్యాక్యాలను గుర్తుకు తెచ్చుకుని ఆధ్యాత్మిక భావంతో బైబిల్ పఠనాలు, ప్రార్ధలను, ప్రత్యేక గీతాలు ఆలపించి జీసస్ పట్ల భక్తి ప్రకటించుకున్నారు. ఉపవాస దీక్షలు విరమించి పేదలకు ఆత్మీయులకు, స్నేహితులకు దాన ధర్మాలు చేశారు. కరీంనగర్ సీపి కార్యాలయం వద్ద గల సిఎస్ఐ వెస్లీ కెథడ్రల్ చర్చిలో పాస్టరేట్ చైర్మన్ పాల్ కొమ్మాల్ దైవ సందేశం ఇచ్చారు. అనంతరం బైబిల్ పఠనాలు, ప్రత్యేక గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సంజయ్, ట్రెజరర్ ముల్కల సంజయ్, తదితరులు పాల్గొన్నారు. క్రిస్టియన్ కాలనీలోని సీఎస్ఐ సెంటినరీ చర్చ్ లో ఫాస్టరేట్ చైర్మన్ డాక్టర్ ఎస్ జాన్ సందేశాన్ని ఇచ్చారు. అసిస్టెంట్ ప్రెస్బిటర్ రెవ.యం పింటు తదితరులున్నారు. జిల్లా వ్యాప్తంగా చర్చిలో ప్రార్ధనలు నిర్వహించారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఊరుకునేది లేదు

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



ప్రజల ప్రాణాలకు ఇబ్బంది కలిగించే డంపింగ్ యార్డ్ ఏర్పాటు విషయంలో ఏ రాజకీయ పార్టీలు జోక్యం చేసుకోరాదని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఊరుకునేది లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటి ఆధ్వర్యంలో 12వ రోజు ఆర్ఎంపి వైద్యులు, మెడికల్ షాపు యజమానులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హుజురాబాద్ శివారులో ఏర్పాటు చేయతలపెట్టిన డంపింగ్ యార్డ్ వల్ల ఈ ప్రాంతంలో నీటి కాలుష్యం, జల కాలుష్యం, వాయు కాలుష్యం పెరిగిపోతుందని, దాంతో ప్రజలకు వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. కేవలం ప్రజలే కాకుండా పక్షులు, ఇతర జంతువులకు సైతం వ్యాధులు సోకుతాయని అన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే డంపింగ్ యార్డ్ విషయంలో అన్ని పార్టీలు తమ ఈగోలను పక్కనపెట్టి ఉద్యమానికి సహకరించాలన్నారు. 12 రోజులుగా అఖిలపక్ష ఆధ్వర్యంలో నిరసన దీక్షలు జరుగుతున్న ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 7,8 వ తేదీలలో అఖిలపక్ష నిరసనలకు మద్దతుగా తాను రెండు రోజుల దీక్ష చేపడతానని ఆయన అన్నారు. ప్రజలు సుఖంగా ఉండడమే నాయకుల అభిమానంగా ఉండాలని, అంతే తప్ప డంపింగ్ యార్డ్ విషయంలో ఇతర ఆలోచనలు ఎవరూ కూడా చేయరాదన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జరిగిన సభలో చొప్పదండిలో సిఎం రేవంత్ రెడ్డి హుజురాబాద్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారని, దీనివల్ల నష్టం ఉన్నందువల్లనే ప్రజలు ఉద్యమిస్తున్నారని, ఇది ప్రభుత్వ పెద్దలు గుర్తించాలన్నారు. అందరి సహకారంతో డంపింగ్ యార్డ్ రద్దయ్యే వరకు ప్రతి ఒక్కరూ పోరాటంలో పాలుపంచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు కర్ర పాపిరెడ్డి, ముక్కెర కనకయ్య, చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, భరణి, ఆర్ఎంపి వైద్యులు శ్రీనివాస్, రాజేశం, అఖిలపక్ష నాయకులు, బిఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భక్తుల విశ్వాసాన్ని గౌరవిస్తూ కోడెలకు తగిన సదుపాయాలు

- వేములవాడ రాజన్న ఆలయ ఈవో రమాదేవి

వేములవాడ, ప్రభాతవార్త:

భక్తుల విశ్వాసాన్ని గౌరవిస్తూ కోడెలకు తగిన ఆహారం, విశ్రాంతి, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో రమాదేవి అన్నారు. వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులు స్వామివారికి ప్రతీపాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకునే ఆనవాయితీ కొనసాగుతుంది. శుక్రవారం ఆలయంలో నిర్వహన కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న సందర్భంగా ఈవో రమాదేవి ఒక కోడె నీరసంగా ఉన్నట్లు గమనించారు. వెంటనే స్పందించి ఆ కోడెను ఆలయంలో విశ్రాంతి కోసం ఏర్పాటు చేసిన గోశాలకు తరలించి, వెటర్నరీ డాక్టర్‌ను పిలిపించి వైద్య పరీక్షలు నిర్వహింపజేశారు. డాక్టర్ కోడె ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, తగిన చికిత్స అందించారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి ఆలయ సిబ్బందికి, వెటర్నర వైద్యులకు కోడెల సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచనలు చేశారు. అలాగే ఆలయానికి తీసుకు వచ్చే కోడెలు ఆరోగ్యంగా ఉండేలా భక్తులు ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



## మృతురాలి కుటుంబానికి సాయం

**కొత్తగూడ, ఏప్రిల్ 3, ప్రభాత వార్త**

మండలంలోని దుర్గారం గ్రామానికి చెందిన చిడం రమేష్ ఆదిలక్ష్మీ



ల కూతురు చిడం హాసిని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి సూచన మేరకు హాసిని దశ దిన కర్మలకు 50 కేజీలు బియ్యం, గ్లాసులు, ప్లేట్లు అందజేసినట్లు ఉప సర్పంచ్ చాగంటి స్వరూప అశోక్ తెలిపారు. కార్యక్రమంలో జల్లి మురళి, నరెడ్ల విజయ్,అర్వపల్లి మహేష్, కున్సోత్ యాకూబ్, పత్తిపాక వెంకన్న చారి, వన ప్రేమి పుల్సం సాంబయ్య , బోడ దేవ్ సింగ్, గండేల కర్ణాకర్ పాల్గొన్నారు.

## వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం అమలు చేయండి

### ఆర్డిఓ కి వినతిపత్రం అందజేసిన సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్

**మార్చి 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

వృద్ధుల కేసులు సత్వర పరిష్కారమునకు వేచి చూస్తున్నారు అని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గోపాలపురం హనుమకొండ జిల్లా ప్రతినిధులు హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్ ని శుక్రవారం నాగులగం నరసయ్య ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం అయింది. 2007 తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2011 నియమావళి అమలులో జరుగుతున్న జాప్యమును గూర్చి సత్వర న్యాయమునకు రెవెన్యూ డివిజనల్ అధికారి కి నివేదించుట జరిగినది. ప్రప్రదముగా 2007 తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం నియమాలు 2011 అనుసరించి వృద్ధుల కేసుల పరిష్కారమునకు రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి సభ్యులను నియమించుట జరిగినది, తద్వారా వయోవృద్ధులను నుండి వచ్చు ఫిర్యాదులను పరిష్కరించుటకు రెవెన్యూ డివిజనల్ అధికారి సమావేశాలు పరిచి, అందులో జరుగుతున్న జాప్యమునకు వయవృద్ధులు మానసికంగా ఆవేదన చెందుతున్నారు అని జిల్లా కలెక్టర్ కి మరియు ఆర్డీవో కి తమ ఫిర్యాదులను సమర్పించుకుంటూ వయోవృద్ధులు తమకు న్యాయం చేకూర్చుందని ఆశిస్తూ వారి ముందుకు వస్తున్నారు. కానీ పరిపాలన పరమైన కార్యక్రమాల ద్వారా న్యాయం జరుగుటకు కాలయాపన జరుగుతున్నది, మరియు తీర్పులు వచ్చినను అమలులో జరుగుతున్న జాప్యము వలన ఆవేదనకు గురి ఆగుతున్నారు. కనుక రెవెన్యూ డివిజనల్ అధికారి ఫిర్యాదుల సత్వర పరిష్కారమునకు ప్రాధాన్యత క్రమంలో కేసులు పరిష్కరించాలని ప్రతినిధి వర్గం విజ్ఞప్తి చేసింది, మరియు ట్రిబ్యునల్ లో సభ్యులుగా 2018 నుండి పనిచేయుచున్న మా స్వచ్ఛంద సంస్థకు సభ్యులుగా అవకాశం ఇవ్వగలరని విజ్ఞప్తి చేయుట జరిగినది. చట్టంపై అవగాహన కలగ జేయుటకు గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కలగజేయుటకు కుటుంబ సభ్యుల బాధ్యతలను తెలియజేయుటకు మరియు చట్టంపై అవగాహన కలగజేయుటకు గ్రామీణ ప్రాంతాలలో గ్రామసభ నిర్వహించుటకు సమయం కేటాయించవలసినదిగా ఆర్డీవో గారిని కోరుట జరిగినది, సానుకూలంగా స్పందించిన ఆర్డిఓ వయో వృద్ధుల పట్ల ప్రాధాన్యత క్రమంలో కేసుల పరిష్కారానికి గౌరవప్రదమైన సేవలందించడానికి తమ వంతు కృషి చేయగలమని తెలియజేశారు. ఈ ప్రతినిధి వర్గంలో నాగులగాం నరసయ్య ఉపాధ్యక్షులు, తీరాల యుగంధర్ కార్యదర్శి , చిదురాల సత్యనారాయణ, మార్క రవీందర్ గౌడ్ సంయుక్త కార్యదర్శి గంగారపు యాదగిరి, గోకారపు రాజేందర్ , తాడూరు లక్ష్మీ మ్నారాయణ, వర్ధల్లి మలహలరావు, శివనా ధుని రమేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్ ని ప్రతినిధులు బొకేలు శాలువాతో ఘనంగా సత్కరించారు.




## అభయారణ్యంలో పిసిసిఎఫ్ పర్యటన

**గూడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

వన్యప్రాణి విభాగం గూడూరు డివిజన్ పరిధిలోని అభయారణ్య ప్రాంతంలో అటవీశాఖ పిసిసిఎఫ్, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ వినయ్ కుమార్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగాపాఖాల వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. పర్యాటక అభివృద్ధి పనులకు సంబంధించి



పాఖాల బయోడైవర్సిటీ (జీవవైవిధ్యం), భీమునిపాదం జలపాతం వద్ద జరుగుతున్న ఎకోటూరిజం అభివృద్ధి పనులను పరిశీలించి ప్రగతిపై సమీక్షి ంచారు. పాఖాల వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో వన్యప్రాణుల ఆవాసాల రక్షణ, మెరుగుదల కోసం తీసుకుంటున్న చర్యలను పరిశీలి ంచారు. వైల్డ్ లైఫ్ డివిజన్ పరిధిలోని మట్టెవాడ అటవీ ప్రాంతంలోని పులిమడుగు, మడగూడ వద్ద ఉన్న గ్రీన్ హిల్స్ బేస్ క్యాంపులను సందర్శించి, క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట భద్రాద్రి కొత్తగూడెం సిసిఎఫ్ డాక్టర్ భీమా నాయక్, వరంగల్, మహబూబాబాద్ డిఎఫ్ఓ లు అనుజ్, విశాల్ బత్తుల, ఎఫ్డిఓ చంద్రశేఖర్, గూడూరు ఎఫ్ఆర్ఓ సురేష్ తో పాటు పలువురు ఎఫ్ఆర్ఓలు, డిఆర్వోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. వన్యప్రాణి విభాగం అభయారణ్యంలో పిసిసిఎఫ్ పర్యటన వల్ల అడవుల రక్షణ, పర్యాటక రంగ అభివృద్ధికి మరింత ఊతం లభించే అవకాశం ఉందని ఎఫ్ ఆర్ ఓ సురేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అటవీ హక్కుల పత్రాల కలకలం 2, 3 సిరీస్ బుక్కులన్నీ నకిలీవేనా?

**కొత్తగూడ ఏప్రిల్ 03 ప్రభాత వార్త :**

మండలం అటవీ భూముల అన్యాక్రాంతంపై అటవీశాఖ ఉక్కుపాదం మోపుతోంది. గత కొంతకాలంగా పంపిణీ అయిన అటవీ హక్కుల పత్రాలఆర్ వో ఎఫ్ ఆర్ విషయంలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా 2, 3 సిరీస్‌తో ఉన్న అటవీ బుక్కులన్నీ నకిలీవని అధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై ప్రస్తుతం క్షేత్రస్థాయిలో అటవీశాఖ అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టారు.గతంలో అటవీ శాఖ, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శు లసర్వే చేసే వాళ్ళు. ఫేస్ టు సర్వే జరిగేటప్పుడు కేవలం రెవెన్యూ శాఖ అధికారులు మాత్రమే చేశారు. పంచాయతీ కార్యదర్శులు పెన్ డౌన్ నిరసన సమయంలో, రెవెన్యూ అధికారులు ఈ బుక్కులను విడుదల చేశారు. అయితే, ఇందులో జిపిఎస్ పాయింట్లు కు భూములు ఇక్కడ చూపించడం లేదని, రెవెన్యూ భూములకు కూడా హక్కు పత్రాలు, అడవిని,కుంటలు, కొంతమంది జిపిఎస్ పాయింట్లు పస్రా,చింతగట్టు తండా వరకు జిపిఎస్ పాయింట్లు ఉన్నాయని,కాస్తులో 9 ఎకరాలు ఉన్నట్లుగా బుక్కులో ఉన్నట్లు తీసుకున్నారు. 2005 కంటే




తరువాత సాగులో ఉన్నట్లు నిర్ధారించే డీ ఎఫ్ వో బీట్ ఆఫీసర్ల సంతకాలు వీటిపై లేకపోవడం గమనార్హం. కొంతమంది సాగులో భూమి లేకపోయినా అడవిని కొలిపించుకుని పట్టాలు పొందినట్లు ఫిర్యాదులు వచ్చాయి. రికార్డులతో సరిపోలని పత్రాలను ఉన్నత అధికారులకు పంపిస్తామని రద్దు చేసే అవకాశం ఉంది.కొంతమందికి డబల్ బుక్స్ వచ్చినట్లు అధికారులు హెచ్చరిస్తున్నారు. మండలంలో చాలా భూముల వరకు 2 3 సిరీస్ తో కూడిన బుక్కులు ఉన్నట్లు తెలుస్తుంది.

## రైతుకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**మరిమడ్ల గ్రామంలో నూతన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణనికి భూమి పూజ**

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**





రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష ్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.శుక్రవారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో నూతన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై!!!భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతును రాజుగా చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో విద్యుత్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచి!!!తవిద్యుత్ అందించేందుకు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం ఇప్పటికీ కొనసాగుతుండటం రైతు సంక్షేమానికి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఆ పథకం వల్ల చిన్న, సన్నకారు రైతులు ఎంతో లాభపడుతున్నారని తెలిపారు.ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో లో వోల్టేజ్ సమస్యలను పూర్తిగా నివారించి, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష ్యంతో నూతన సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. మరిమడ్లలో నిర్మించబడుతున్న 33/11 కేవీ ఉప కేంద్రం ద్వారా పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా మెరుగుపడటమే కాకుండా, ట్రిప్పింగ్ సమస్యలు తగ్గి వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందుతుందని వివరించారు.రైతులు సాగునీటి కోసం విద్యుత్‌పై ఆధారపడుతున్న నేపథ్యంలో, పంటల సమయంలో ఎలాంటి అంతరాయాలు లేకుండా విద్యుత్ అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని తెలిపారు.గ్రామాలకు దూరంగా ఉన్న ఇండ్లకు కూడా సౌకర్యవంతంగా విద్యుత్ మీటర్లను అందించే విధానాన్ని అమలు చేస్తున్నామని, పంచాయతీ కార్యదర్శి అనుమతితో మీటర్ మంజూరు చేసే ప్రక్రియను సరళీకృతం చేసినట్లు చెప్పారు.వేములవాడ నియోజకవర్గ పరిధిలో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో 10 నూతన, రాజన్న ఆలయానికి ప్రత్యే!!!కసబ్ స్టేషన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.అదనంగా రుద్రంగి వద్ద 132కేవీ, కథలపూర్ లో 220 కేవీ హై కెపాసిటీ సబ్ స్టేషన్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మొత్తంగా నియోజకవర్గంలో 14 సబ్ స్టేషన్ల అభివృద్ధికి ఆమోదం లభించిందని తెలిపారు.గత పాలకులు పదేళ్ల కాలంలో ఒక్క సబ్ స్టేషన్ కూడా మంజూరు చేయలేకపోయారని ఆరోపించారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ రంగంలో విస్తృత మార్పులు తీసుకువస్తోందన్నారు. ఈ ఎన్పీడీసీఎల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ధర్మపురంలో తంపుల రాజేందర్‌కు ఘన నివాళులు

**ధర్మసాగర్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త):**

ధర్మసాగర్ మండలం ధర్మపురం గ్రామానికి చెందిన తంపుల రాజేందర్ పరమపదించిన విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ రమ రగోతం రెడ్డి వారి నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పడంతో పాటు రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కూడా పాల్గొని తమ సంతాపాన్ని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ఈ కష్టసమయంలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.